


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 135 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం | 25 | జనవరి | 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## ఢిల్లీలో హోరాహోరీ !

### విజేత వీరే-తాజా అంచనాలు..!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**
చాలా కాలం తర్వాత ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు హోరీహోరీగా జరుగుతున్నాయి. వరుసగా మూడుసార్లు గెలిచి అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీకి విపక్ష బీజేపీ నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. దీంతో ప్రస్తుతం హస్తినలో ఒక్కో సీటులో గెలుపు ఇరు పార్టీలకు కీలకంగా మారిపోయింది. ఎన్ని హామీలు ఇస్తున్నా, పైకి ఎంత గంభీరంగా కనిపిస్తున్నా లోలోపల మాత్రం ఆప్, బీజేపీలకు గుబులు అలాగే ఉంది. ఈ నేపథ్యంలో సర్వేలు, ఒపీనియన్ పోల్స్ అంచనాలు కీలకంగా మారిపోయాయి. వచ్చే నెల 5న జరిగే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్, బీజేపీ మధ్య గట్టి

మిగతా 2

## యోగీ ఎంట్రీతో ఆట మొదలు !



**లక్నో :** ఢిల్లీ ఎన్నికల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటు న్నాయి. మూడు ప్రధాన పార్టీలకు ఇక్కడ గెలుపు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. ముందుగానే ఎన్నికల బరిలో దిగిన కేజ్రీవాల్ విజయం తమ దే అని ధీమాగా ఉన్నారు. బీజేపీ హర్యానా

మిగతా 2

## విజయసాయి రెడ్డి ఇది ధర్మమా?


### రాజీనామాపై కాంగ్రెస్ నేత



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**
వైసీపీకి వరుస షాకుల మీద షాకులు తగులుతున్నాయి.గత ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన దగ్గర నుంచి ఆ పార్టీ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుంది. వైసీపీని వరుస కష్టాలు వెంటాడుతున్నాయి. కొందరు వైసీపీ నేతలపై

మిగతా 2

# అమరావతిని మూడేళ్లలో పూర్తి చేస్తాం



### ఏపీ పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి నారాయణ
### అమరావతికి వరద ముప్పు తప్పించేందుకు కీలక అడుగు..!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
రాజధాని అమరావతిపైన మంత్రి నారాయణ శుభవార్త చెప్పారు. రాజధాని అమరావతి టెండర్ల ప్రక్రియను జనవరి నెలాఖరుకు పూర్తి చేసి ఫిబ్రవరి రెండో వారంలో పనులు ప్రారంభిస్తామని వేగంగా నిర్మాణ పనులను పూర్తి చేస్తామని ఏపీ పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. రాజధాని నిర్మాణ పనులు ఫిబ్రవరి నెల నుంచి వేగం పుంజుకుంటాయని ఆయన వెల్లడించారు.

**మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేస్తాం :** గత ప్రభుత్వ నిర్వాకంతో ఎదురైన న్యాయపరమైన సమస్యలను పరిష్కరించుకుంటూ అమరావతి నిర్మాణానికి

మిగతా 2



## ట్రంప్ భారీ షాక్ !

### 538 వలసదారుల అరెస్టు
### ఆర్మీ విమానంలో దేశ బహిష్కరణ..!



**వాషింగ్టన్ :** అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయగానే వలసలపై కొరడా ఝుళిపిస్తామని చేసిన ప్రకటనను నాలుగు రోజుల్లోనే అమల్లో పెట్టేశారు. ఇవాళ దేశంలోని పలు ప్రాంతాల్లో అక్రమ వలసదారుల్ని అరెస్టులు చేయడం ప్రారంభించారు. వీరిని ప్రత్యేక ఆర్మీ విమానంలో గుర్తుతెలియని ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. దీంతో మిగిలిన వారికి గుండెల్లో రైళు పరుగెడుతున్నాయి. వలసదారులపై ట్రంప్ సర్కార్ ఇవాళ కఠిన చర్యలు ప్రారంభించింది. ట్రంప్ అధ్యక్షుడిగా

మిగతా 2

### బడ్జెట్ వేళ టీడీఎస్ రద్దు
## కోరుతూ పిటిషన్




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**
కేంద్రం ఆదాయపు పన్ను వసూళ్లలో భాగంగా వివిధ వర్గాల నుంచి వసూలు చేస్తున్న టీడీఎస్ (ట్యాక్స్ డిడక్షన్ ఎట్ సోర్స్)పై వ్యతిరేకత ఎప్పటి నుంచో ఉంది. అయినా భారత్ తో పాటు పలు దేశాల్లో అమలవుతున్న టీడీఎస్ ను రద్దు చేసేందుకు ఇష్టపడటం లేదు. ఈ నేపథ్యంలో టీడీఎస్ రద్దు కోరుతూ ఏకంగా సుప్రీంకోర్టులోనే పిటిషన్ దాఖలైంది. కేంద్ర బడ్జెట్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధమవుతున్న వేళ ప్రముఖ లాయర్ అశ్వినీ ఉపాధ్యాయ్ తరఫున మరో లాయర్ అశ్వినీ దూబే ఈ పిటిషన్ దాఖలు చేశారు. టీడీఎస్ వల్ల పౌరుల

మిగతా 2

## చంద్రబాబుపై రోజా సెటైర్లు

### దావోస్‌కు పవన్ ను తీసుకువెళ్ళనిది అందుకే కదా !



**తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ సీఎం చంద్రబాబు నాలుగు రోజుల దావోస్ పర్యటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీ పెట్టుబడులను తెచ్చిపెట్టిందని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చెబుతుంటే చంద్రబాబు నాలుగు రోజుల దావోస్ పర్యటన అట్టర్ ఫ్లాప్ అని వైసిపి నాయకురాలు మాజీ మంత్రి రోజా సంచలన ఆరోపణలు చేశారు. వట్టి చేతులతో తిరిగి వస్తున్నారని రోజా విమర్శించారు. రెడ్ బుక్ రాజ్యాంగంతో భయపడి పెట్టుబడిదారులు రావట్లేదు: రోజా నేడు నగరిలో మీడియాతో మాట్లాడిన రోజా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంటే పక్కనున్న రాష్ట్రాలకు భారీ పెట్టబడులు వచ్చాయని కానీ చంద్రబాబు కట్టుకథలు చెబుతూ ఏపీకి తిరిగి వస్తున్నారని ఆరోపించారు. దావోస్ లో చంద్రబాబు పెట్టుబడిదారులను మభ్య పెట్టాలని ఎంత ప్రయత్నం చేసినా వారు పట్టించుకోలేదని రోజా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతున్న రెడ్ బుక్ రాజ్యాంగంతో భయపడి పెట్టుబడిదారులు ఏపీలో పెట్టుబడి పెట్టడానికి ముందుకు రావడంలేదని రోజా పేర్కొన్నారు. దావోస్‌కు

మిగతా 2

## టీడీపీ ఎమ్మెల్యేపై దాడి



**గుంటూరు,** గుంటూరు **విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ కు సొంత పార్టీ టీడీపీ నేతల నుంచే నిరసన వ్యక్తమైంది. దాడికి దిగారు. ఈ ఘటన సంచలనంగా మారింది. తమకు సమాచారం లేకుండా అక్కడకు వెళ్లిన ఎమ్మెల్యేపై ఓవర్గం ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో ఇరువర్గాలు బాహాబాహికి తలపడ్డాయి. ఎమ్మెల్యే పై దాడికి ప్రయత్నించారు. దీంతో, పోలీసులు అక్కడ పరిస్థితిని కంట్రోల్ లోకి తీసుకొచ్చారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ పై దాడి ఘటన అధికార పార్టీలో కలకలం రేపింది. గుంటూరు నగర పరిధిలోని ఒకటో డివిజన్ లో స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డివిజన్ టీడీపీ అధ్యక్షుడిగా సయ్యద్ ఇంతియాజ్ ఉన్నారు. ఆయన సోదరుడు ఫైరోజ్

మిగతా 2




### గేరు మార్చిన పవన్
## రోడ్ మ్యాప్ ఫిక్స్ !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
పవన్ తన రాజకీయ భవిష్యత్ పై కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అధికారంలో ఉంటూనే పార్టీ బలోపేతం పైన ఫోకస్ చేసారు. ఇందుకు ఇదే సరైన సమయంగా భావిస్తున్నారు. కూటమిలో ఉన్నా.. తమ లక్ష్యం ఏంటో స్పష్టం చేసేందుకు రెడీ అయ్యారు. భవిష్యత్ పొత్తులు ఎలా ఉన్నా తన రాజకీయ కార్యాచరణ పైన ప్లీనరీ వేదికగా ప్రకటనకు సమాయత్తం అవుతున్నారు. ప్లీనరీ లో కీలక తీర్మానాల పై కసరత్తు జరుగుతోంది. ప్రజలు - పార్టీ లక్ష్యంగా కొత్త అజెండాతో పవన్ ప్రకటించేందుకు సిద్దమయ్యారు.

**పవన్ కసరత్తు**

జనసేన భవిష్యత్ పైన పవన్ కొత్త కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. పార్టీని క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం దిశగా కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. పిఠాపురం వేదికగా పార్టీ నిర్వహించనున్న తొలి ప్లనరీ వేదికగా రాజకీయంగా ఆసక్తి కర అంశాలతో తీర్మానాల పై కసరత్తు జరుగుతోంది. ఇదే వేదిక గా పార్టీ భవిష్యత్ పైన పవన్ కీలక నిర్ణయాలు ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం అధికారంలో ఉండటంతో పార్టీ బలోపేతం తో పాటుగా ప్రభుత్వంలో భాగస్వామిగా తమ కార్యాచ రణ.. లక్ష్యాలను ప్లీనరీ లో పవన్ స్పష్టత ఇవ్వనున్నారు. కొంత కాలంగా చోటు చేసుకుంటున్న పరిణామాల పై పవన్ ప్రస్తావించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రభుత్వంలో ఉంటూనే పిఠాపురం లో చేసిన వ్యాఖ్యలు .. తిరుపతి తొక్కిసలాట ఘటన సమయం లో చేసిన డిమాండ్ల పైన కూటమిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. వీటికి పార్టీ ప్లీనరీ నుంచే పార్టీ శ్రేణులకు స్పష్టత ఇవ్వాలని పవన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అదే

మిగతా 2

# లోకేష్ గేమ్ ఛేంజర్-ప్రధాని ఎందుకు కాకూడదు ?

ఏపీలో నారా లోకేష్ డిప్యూటీ సీఎం ప్రచారాన్ని తెరపైకి తెచ్చి కొన్ని రోజుల పాటు రచ్చ రచ్చ చేసిన టీడీపీ నేతలు తాజాగా అధిష్టానం ఆదేశాలతో శాంతించారు. అలా కనిపిస్తున్నారు కానీ శాంతించలేదు. ఇప్పుడు ఏకంగా నారా లోకేష్ ప్రధాని ఎందుకు కాకూడదంటూ టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే కుమారుడు ఒకరు ప్రశ్నిస్తున్నారు. దీంతో టీడీపీతో పాటు అన్ని పార్టీల్లోనూ కలకలం రేగుతోంది. ఈ డిమాండ్లు ఇంకా ఏ స్థాయికి వెళ్తాయన్నదే ఆ చర్చ సారాంశం. టీడీపీలో గతంలో మంత్రిగా పనిచేసి,ఇప్పుడు భీమిలి నుంచి ఎమ్మెల్యేగా ఉన్న గంటా శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ ఇవాళ సంచలన వ్యాఖ్యలు చేశారు. నారా లోకేష్ అన్నయ్య ప్రధాని ఎందుకు అవ్వకూడదని ఆయన ప్రశ్నించారు. నారా లోకేష్ నాలాంటి ఎంతో మంది యువతకు స్ఫూర్తి అన్నారు. ఏపీ లో లోకేష్ గేమ్ ఛేంజర్ అవుతారని అనుకోలేదని రవితేజ తెలిపారు. రాబోయే

### గంటా కొడుకు షాకింగ్..!



రోజుల్లో నారా లోకేష్ లాంటి రాజకీయ నాయకుడు మనకు చాలా అవసరం అంటూ వ్యాఖ్యానించారు. అందరూ డిప్యూటీ సీఎం అంటున్నారు కానీ అన్నయ్య (నారా లోకేష్ ) ప్రధాన మంత్రి కావాలంటూ రవితేజ వెల్లడించారు.ఏదో ఒకరోజు లోకేష్ ను ప్రధాన మంత్రిగా చూడాలని తన కోరిక అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే నారా లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలన్న డిమాండ్లను టీడీపీ నేతలు తెరపైకి తెస్తున్నారు. దీనికి కౌంటర్ గా పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిని చేయాలంటూ జనసేన కౌంటర్ ఇస్తోంది. అదే సమయంలో దావోస్ టూర్ లోనే ఏకంగా మంత్రి టీజీ భరత్ లోకేష్ భవిష్యత్ సీఎం అంటూ కామెంట్ చేసి చంద్రబాబుతో తిట్లు తిన్నారు. ఇప్పుడు గంటా శ్రీనివాస్ కుమారుడు.. లోకేష్ ఏకంగా ప్రధాని కావాలంటూ చేసిన వ్యాఖ్యలు ఉద్దేశపూర్వంగా చేశారా లేక ప్రచారం కోసం చేశారా అన్నది అర్థం కావడం లేదని టీడీపీ నేతలే చెవులు కొరుక్కుంటున్నారు. ఏదేమైనా లోకేష్ కేంద్రంగా వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలవాలన్న టీడీపీ నేతల ఆరాటం మాత్రం ఏదో విధంగా బయటపడుతూనే ఉంది.

# ఎడిటర్ వాయిస్

## భౌతికవాద పునరుజ్జీవం నేటి కర్తవ్యం

భారతదేశంలోని విశ్వవిద్యాలయాల్లో భారతీయ భౌతిక తత్వ శాస్త్రాన్ని బోధించకపోవడం వలన భారతీయ తాత్విక మూలాలు విద్యార్థులకు, ఆధునిక మేధావులకు అందడంలేదు. అసలు నిజానికి భారతీయ మొదటి తత్వశాస్త్ర భాగాలుగా చార్వాకం, జైనం, బౌద్ధం, సాంఖ్యం ప్రసిద్ధమైనవిగా చెప్పబడినవి. సర్వదర్శన సంగ్రహంలో వీటినే తత్వశాస్త్ర మొదటి దర్శనాలుగా ప్రకటించారు. ఈనాడు అన్ని కేంద్ర విశ్వవిద్యాలయాల్లోను, రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లోను తత్వశాస్త్ర విభాగాల్లో చార్వాకాన్ని చెప్పకపోవడం వలన వేదాలే మొదటివి అనుకునే పరిస్థితి వచ్చింది. కాని నిజానికి వేదాలు భారతీయ భౌతికవాదాన్ని పూర్వపక్షంగా వచ్చినవే. భారతదేశం ప్రధానంగా నదీ నాగరికతతో పాటు మాతృస్వామికమైన దేశం. నిప్పు, నీరు, గాలి, నేలను జీవన విధానంగా మలుచుకోన్న దేశం. ఈ మూలాలు విశ్వవిద్యాలయాలలో విద్యార్థులకు తెలియకపోతే వారికి ప్రాకృతిక భౌతిక జ్ఞానం తగ్గుతుంది. ఇప్పుడు ప్రయాగలో జరుగుతున్న కుంభమేళా నదీ నాగరికతను ఎలా విధ్వంసం చేస్తుందో తెలుసుకోలేరు. భారతదేశంలో తత్వ శాస్త్రమంటే ఆధ్యాత్మిక వాదంగా ప్రచారం చేశారు. తత్వశాస్త్రమనగానే ఆత్మ గురించో, పరలోకం గురించో చెప్పేదనే భావన ఏర్పడింది. నిజానికి భౌతికాంశాల నుండి రూపొందిన దాన్నే తత్వ శాస్త్రం అంటారు. భారతదేశంలో అతి ప్రాచీన జాతులు ఈ తాత్వికాంశాల మీద సుదీర్ఘమైన చర్చ చేశారు. శరీరానికి, చైతన్యానికి ఉన్న సంబంధాన్నీ మానవునికీ ప్రకృతికి ఉన్న సంబంధాన్నీ విశ్వ పరిణామాన్ని, మానవ పరిణామాన్నీ భౌతిక దృక్పథంతో వారు వివేచించారు. మానవునికి తన చుట్టూ వున్న ప్రకృతి, సమాజం పట్ల ఉదయించిన అనేక ప్రశ్నలకు వారు భౌతిక దృక్పథంతో సమాధానం వెతికారు. మానవుడు భౌతిక ప్రపంచం నుండి ప్రభవించడం వల్ల అతని ఆలోచనలు, భావాలు, ఊహలు భౌతిక వాస్తవికత వైపే మొదట్లో పయనించాయి. నిప్పునీ, నీరునీ, గాలినీ, భూమినీ వాటి భౌతిక రూపాలను తెలుసుకోవడమే మానవుని అభివృద్ధి సోపానం. నిప్పుని, నీరునీ, గాలినీ, భూమినీ వాటి భౌతిక రూపాలను తెలుసుకోవడానికి ముందు, దాని భౌతిక శక్తిని అర్ధం చేసుకోక ముందు వడివడిగా ముందుకు నడవలేకపోయాడు. నిప్పు మానవ సామాజిక పరిణామంలో కీలక పాత్ర వహించింది. నిప్పుని ఆరాధించిన జాతుల కంటే, నిప్పుని భౌతిక శక్తిగా గుర్తించిన జాతులు శక్తివంతంగా ముందుకు నడిచాయి. నిప్పు మానవ జీవితాన్ని ఒక భౌతిక శక్తిగా ప్రభావితం చేసింది. భారతదేశంలో చార్వాకులు నిప్పుకి 'భౌతిక శాస్త్రతత్వాన్ని' రూపొందించారు. నిప్పునారాధించే జాతులకీ, నిప్పుని అధీనం చేసుకొన్న జాతులకీ భారతదేశంలో సమరం జరిగింది. తన చుట్టూ ఉన్న భౌతిక ప్రపంచాన్ని సమన్వయించుకోవడంలో విఫలమైనవారు భావవాదులుగా రూపొందారు. వీరు భౌతిక సామాజిక వాస్తవికతకు భిన్నమైన భావవాదంతో భౌతికవాదులకెదురు నిలుస్తూ వచ్చారు. నిప్పుని పదార్థంగా కనుగొన్న చార్వాకుల వారసులు భారతీయ ఆదిమ జాతుల వారే. అడవులు తగులబెట్టి పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనుల పరిణామం నుండి వ్యవసాయ సంస్కృతిని రూపొందించి నిప్పుని భౌతిక శక్తిగా వాడుకున్నారు. వేదాలు భారత దేశానికి వలస వచ్చిన రాజకీయ తెగలైన ఆర్యులు రూపొందించుకున్న భావజాలం. ఈ వేదాలు క్రీఃఎపూఃఎ 2000-750 సంవత్సరాల మధ్యలో రచించబడినాయని వింటర్‌నిట్జ్ పేర్కొన్నాడు. కీత్ క్రీఃఎపూఃఎ 1200-350 సంవత్సరాల మధ్యలోవని తెలిపాడు. సాధారణంగా వేద రచన క్రీపూ 1400 ప్రాంతంలో ప్రారంభమై క్రీఃఎపూ 600 వరకు జరిగిందని చరిత్రకారులు భావిస్తున్నారు. వేద శబ్దమునకు "జ్ఞానమ"ని అర్ధం ఇవ్వబడింది. జైమిని అభిప్రాయం ప్రకారం వేదాలు రెండు భాగాలు. 1. మంత్రాలు 2. బ్రాహ్మణాలు. మంత్రాల సంకలనాన్ని సంహితలని అంటారు. ఋగ్వేదానికీ, యజుర్వేదానికీ, సామ వేదానికీ, అధర్వణ వేదానికీ, సంహితలున్నాయి. ఇవి ఒకరి నోటి నుండి ఒకరు కంఠస్థం చేశారు. అందుకే వీటిని శృతులు అన్నారు. వేదాలను సంహితులుగానే కాక బ్రాహ్మణాలుగా, అరణ్యకాలుగా కూడా విభజించారు. నాలుగు వేదాల్లో అతి పురాతనమైంది ఋగ్వేదం. ఋగ్వేద మంత్ర కర్తలలో విశ్వామిత్రుడు, వశిష్టుడు, భరద్వాజుడు, గౌతముడు ముఖ్యులు. వీరు క్రీఃఎపూ 1500 ప్రాంతం వారీగా గుర్తింపబడ్డారు. ఋగ్వేదం క్రీఃఎపూ 1520 ప్రాంతం నుండి క్రీఃఎపూ 1420 దాకా వివిధ ఋషుల చేత రాయబడుతూనే ఉంది. ఋగ్వేదంలో అగ్ని, వరుణుడు, సూర్యుడు, ఇంద్రుడు మొదలైన దేవతలను కొనియాడారు. నిజానికి చార్వాక వాదం, జైనవాదం, బౌద్ధవాదం, సాంఖ్య తత్వశాస్త్రం బోధించబడితే విశ్వవిద్యాలయం లోని విద్యార్థులకు భారతదేశంలో తాత్విక మూలాలు అర్ధం అవుతాయి. దానివల్ల దేశంలో వైజ్ఞానిక, శాస్త్రీయ, సాంకేతిక జ్ఞానం పెరుగుతుంది. అయితే బిజెపి, ఆర్‌యస్‌యస్, విశ్వహిందూ పరిషత్‌ల భావజాలాలు చొప్పించాలని చూస్తున్నారు. ఇది దేశానికి మంచిది కాదు. భారత దేశం ఒక మతానికి సంబంధించినది కాదు. ఒక వర్ణాధిపత్యానికి లోబడదు. ఇది లౌకికవాద భావజాలంతో కూడినది. భారతదేశ భౌగోళిక పరిస్థితుల నుంచి అనేక ఉపఖండాల నుండి మన దేశానికి వలస వచ్చిన పాలకులు భిన్న మతాలను తీసుకు వచ్చారు. వైదికం, ఇస్లాం,



క్రైస్తవం బయట నుండి వచ్చినవే. చార్వాకం, బౌద్ధం, జైనం, సాంఖ్యం దేశీయంగా పుట్టిన తత్వాలు, ధర్మాలు. అవి ఆ తరువాత మతాలుగా పిలువబడ్డాయి. అందుకే ఈనాడు భారతీయ తాత్విక బోధన ద్వారా విద్యార్థులను, పరిశోధకులను, రాజకీయవేత్తలను ప్రభావితం చేయాలంటే భారతీయ భౌతికవాద చింతన తప్పక జరగాలి.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## ఢిల్లీలో హోరాహోరీ !

పోటీ ఉందన్న విషయాన్ని దాదాపు అన్ని సర్వే సంస్థలు, ఒపీనియన్ పోల్స్ నిర్ధారిస్తున్నాయి. అయితే విజేత ఎవరనే విషయంలో మాత్రం మెజార్టీ సర్వే సంస్థలు దాదాపు ఏకాభిప్రాయంతోనే ఉన్నట్లు కనిపిస్తోంది. తాజాగా విడుదలైన పలు సర్వే సంస్థలు, అధ్యయన సంస్థల అంచనాలు చూస్తే ఇదే అర్థమవుతోంది. అలాగే బెట్టింగ్ బజార్లు కూడా ఇప్పుడు విజేతపై క్లారిటీ ఇచ్చేస్తున్నాయి. ఇప్పటి వరకు వెలువడిన పలు ఒపీనియన్ పోల్స్ అధికార ఆప్ కు ఆధిక్యం కట్టబెట్టాయి. తాజాగా రాజస్థాన్‌లోని ఫలోడి సత్తా బజార్ బెట్టింగ్ మార్కెట్ కూడా ఆప్ 36 సీట్లు సాధించి అధికారం నిలబెట్టుకుంటుందని అంచనా వేసింది. 70 సీట్ల అసెంబ్లీలో ఆప్ కు 39-41 సీట్లు వస్తాయని, అలాగే విపక్ష బీజేపీకి మాత్రం 29 నుంచి 31 సీట్లు వస్తాయని అంచనా వేస్తోంది. గతంలో ఆప్ కు 36 సీట్లు వస్తాయని అంచనా వేసిన సత్తా బజార్.. తాజాగా అంచనా సవరించింది. అదే సమయంలో ప్రముఖ సర్వేల సంస్థ సీ-ఓటర్ కూడా తమ అంచనాల్ని విడుదల చేసింది. ఇందులోనూ ఆప్ హవా కొనసాగబోతోందని తేలిపోయింది. తమ సర్వేలో 51 శాతం మంది ఆప్ తిరిగి అధికారంలోకి వస్తుందని చెప్పినట్లు సీ-ఓటర్ తెలిపింది. అలాగే 41 శాతం మంది మాత్రం ప్రభుత్వ మార్పు కోరుకుంటున్నట్లు వెల్లడించింది. మరోవైపు ప్రభుత్వ మార్పు కోరుకుంటున్న వారిలో అత్యధికులు కాంగ్రెస్ కంటే బీజేపీవైపే మొగ్గు చూపుతున్నట్లు తెలిపింది. దీన్ని బట్టి అంతిమంగా ఆప్ విజేతగా నిలబోతుందని తేల్చింది.

## ట్రంప్ భారీ షాక్ !

ప్రమాణ స్వీకారం చేసిన మూడు రోజుల తర్వాత భారీ ఆపరేషన్ చేపట్టిన అధికారులు.. వందలాది మంది అక్రమ వలసదారులు అరెస్టు చేశారు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ దీనిపై స్పందించారు. అమెరికా అధికారులు 538 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేశారని, సైనిక విమానాన్ని ఉపయోగించి వందల మందిని దేశం నుంచి తరలించినట్లు ప్రకటించారు. అనుమానిత ఉగ్రవాది, ట్రెన్ డి అరగువా ముఠాలోని నలుగురు సభ్యులు, మైనర్లపై లైంగిక నేరాలకు పాల్పడిన అనేక మంది అక్రమార్కులతో సహా 538 మంది అక్రమ వలస నేరస్థులను ఇవాళ అమెరికా ప్రభుత్వం అరెస్టు చేసినట్లు ప్రెస్ సెక్రటరీ వెల్లడించారు. వీరిని సైనిక విమానం ద్వారా దేశం అవతలకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద వలసల బహిష్కరణ ఆపరేషన్ జోరుగా సాగుతోందని ఆమె తెలిపారు. తమ దేశం సరిహద్దులను రక్షించడానికి ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వైట్ హౌస్ ప్రివ్యూ విడుదల చేసినట్లు ఆమె తెలిపారు. ఇందులో అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అరెస్టు చేసిన కొంతమంది వ్యక్తుల పేర్లు , వారు చేసిన నేరాలను విడుదల చేశారు. వీరి నేరాలలో అత్యాచారం, పిల్లలపై లైంగిక ప్రవర్తన, 14 లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలపై నిరంతర లైంగిక వేధింపులు ఉన్నాయి. మరోవైపు అమెరికాకు వెళ్లి అక్కడ చదువుకుంటూ పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేసుకుంటున్న భారతీయ విద్యార్థులకు ట్రంప్ చర్యలు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. దీంతో వారంతా ఇప్పుడు దేశం వదిలి వెళ్లిపోతున్నారు. డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం తర్వాత అమెరికాను వీడి పోతున్న భారతీయ పార్ట్ టైమ్ ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ట్రంప్ ప్రమాణస్వీకారం వరకూ కూడా ప్రతీ రోజూ కాలేజీలకు వెళ్లి చదువు పూర్తయ్యాక పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేసుకున్న వీరంతా ఆ తర్వాత మాత్రం దేశం వదిలి వెళ్లిపోతున్నారు.

## కోరుతూ పిటిషన్

ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని అశ్వినీ ఉపాధ్యాయ్ తన పిటిషన్ లో ఆరోపించారు. టీడీఎస్ విధానం వల్ల సమానత్వ హక్కుతో పాటు అనేక ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని ఆయన పిటిషన్ లో పేర్కొన్నారు. కాబట్టి దీన్ని తక్షణం రద్దు చేయాలని ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరారు. దీనిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషన్ తప్పుల తడకగా ఉందని వ్యాఖ్యానించింది. అయితే పిటిషనర్ కు ఓ కీలక సూచన చేసింది. టీడీఎస్ రద్దు కోరుతూ అశ్వినీ దూబే దాఖలు చేసిన ఈ పిటిషన్ ను సుప్రీంకోర్టులో సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ బెంచ్ పరిశీలించింది. టీడీఎస్ విధానం అన్ని దేశాల్లో అమలవుతుంది కదా అని పిటిషనర్ ను ప్రశ్నించింది. దీనిపై తాము ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేమని తేల్చిచెప్పేసింది. అయితే పిటిషనర్ ను ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని మాత్రం సుప్రీంకోర్టు సూచించింది. దీంతో ఢిల్లీ హైకోర్టులోకి టీడీఎస్ రద్దు వ్యవహారం చేరబోతోంది.

## యోగీ ఎంట్రీతో ఆట మొదలు !

మహారాష్ట్ర తరహాలోనే ఢిల్లీలోనూ విజయం సాధిస్తామ ని విశ్వాసంతో ఉంది. కాంగ్రెస్ మేము సైతం అంటోంది. అయితే, ఢిల్లీ ఎన్నికల ప్రచారం యూపీ సీఎం యోగీతో కొత్త మలుపు తీసుకుంది. కేజ్రీవాల్ లక్ష్యంగా యోగీ తన మార్క్ రాజకీయం మొదలు పెట్టారు. కేజ్రీవాల్ లక్ష్యంగా ఢిల్లీ ఎన్నిక ప్రచారం పతాక స్థాయికి చేరింది. బీజేపీ స్టార్ క్యాంపెయినర్లు ఢిల్లీ ప్రచారంలోకి దిగారు. యూపీ సీఎం యోగీ ఢిల్లీలో యూపీ, బీహార్ ఓటర్లు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించారు. ఆప్, కేజ్రీవాల్ లక్ష్యంగా యోగీ తన అస్త్రాలను సంధించారు. కేజ్రీవాల్ కు సవాళ్లు చేసారు. ఆప్ పాలనలో ఢిల్లీ డంపింగ్ యార్డుగా మారిందని ఆరోపించారు. విద్యుత్ నిరంతర సరఫరాలోనూ ప్రభుత్వం విఫలమైందని టార్గెట్ చేసారు. యమునా నది మొత్తం కలుషితంగా మారిందని చెప్పిన యోగీ.. తాను చెప్పిన దాంట్లో వాస్తవం లేకపోతే కేజ్రీవాల్ యమున నదిలో స్నానం చేయాలని సవాల్ విసిరారు. యోగీ టార్గెట్ యోగీ ఆరోపణలపైన కేజ్రీవాల్ ఘాటుగా స్పందించారు. యూపీలో విద్యుత్ కోతల గురించి ప్రశ్నించారు. ఢిల్లీలో విద్యుత్ సరఫరా గురించి ప్రశ్నిస్తున్న యోగీ.. పదేళ్లుగా యూపీలో అధికారం లో ఉండి..ఎన్ని గంటలు విద్యుత్ ఇస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేసారు. దీనికి యోగీ స్పందిం చారు. ఆప్ అసమర్థ పాలనలో విదేశాల నుంచి అక్రమ వలసలు పెరిగాయని విమర్శించారు. బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్నారనే వ్యాఖ్యల తో ప్రచారం కొత్త టర్న్ తీసుకుంది. వారిని అడ్డుకోకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారని విమర్శించారు. గెలుపు పై ధీమా ఢిల్లీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని.. ఢిల్లీ రహదారుల నిర్వహణ అధ్వాన్నంగా ఉందని యోగీ ఆరోపించారు. విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల పైన భారం మోపారని టార్గెట్ చేసారు. అసత్యాలు ప్రచారం చేయటమే ఆప్ నేతల పని అంటూ ధ్వజమెత్తారు. మరో వైపు బీజేపీ జాతీయాధ్యక్షుడు నడ్డా సైతం ఢిల్లీలో ప్రచారం ప్రారంభించారు. ఈ నెలాఖరులో ప్రధాని మోదీ ఢిల్లీ ప్రచారంలో పాల్గొంటారు. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీకి ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. హ్యాట్రిక్ పై ఆప్ గురి పెట్టింది. కాగా, గెలుపు తమదే అంటూ బీజేపీ కొత్త వ్యూహాలతో ఎన్నికల బరిలో ముందుకు వెళ్తోంది. ఫిబ్రవరి 8న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

## విజయసాయి రెడ్డి ఇది ధర్మమా?

కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తుండగా, మరి కొందరు నేతలు వైసీపీలో ఉంటే రాజకీయ భవిష్యత్తు ఉండదని భావించి ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేస్తున్నారు. కిలారు రోశయ్య, మద్దాలి గిరి, సిద్దా రాఘవరావు, మాజీ మంత్రి ఆళ్ల నాని , బాలినేని, సామినేని ఉదయభాను గ్రంధి శ్రీనివాస్, అవంతి శ్రీనివాస్ వంటి నేతలు వైసీపీకి రాజీనామా చేశారు. మోపిదేవి వెంకట రమణ, బీద మస్తాన్ రావు,ఆర్ కృష్ణయ్య వంటి రాజ్యసభ సభ్యులు పదవితో పాటు వైసీపీకి రాజీనామా చేశారు. తాజాగా ఈ లిస్ట్‌లో మరో నేత చేరారు. పార్టీ కీలక నేత, జగన్ నమ్మిన వ్యక్తి అయిన విజయసాయి రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. ఆయన క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. ఆయన పార్టీతో పాటు, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్టు ప్రకటించారు. విజయసాయి రెడ్డి రాజీనామాపై పార్టీ శ్రేణులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాయి. జగన్ లండన్ పర్యటనలో ఉన్న సమయంలో విజయసాయి రెడ్డి రాజీనామా చేయడం ఇప్పుడు ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇదిలా ఉంటే విజయసాయి రెడ్డి రాజీనామా ప్రముఖ నిర్మాత, కాంగ్రెస్ నాయకుడు బండ్ల గణేష్ తనదైనశైలిలో స్పందించారు. ఇది ధర్మమా..? అని హాట్ కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా బండ్ల గణేష్ ట్విట్టర్ లో.. అధికారంలో ఉన్నప్పుడు అనుభవించి కష్టాల్లో ఉన్నప్పుడు వదిలేయడం, వదిలి వెళ్లిపోవడం చాలా మంది రాజకీయ నాయకులకి ఫ్యాషన్ అయిపోయింది, ఇది ధర్మమా.. అని విజయసాయి రెడ్డిని బండ్ల గణేష్ ప్రశ్నించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది.

## చంద్రబాబుపై రోజా సెటైర్లు

పవన్ కళ్యాణ్ ను ఎందుకు తీసుకువెళ్లలేదో? దావోస్ పర్యటన పేరుతో ప్రత్యేక విమానాలు సూట్లు, బూట్లు పేరుతో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన చంద్రబాబు బృందం ఎటువంటి ఫలితం సాధించలేక పోయిందని ఎద్దేవా చేశారు. ఇక దావోస్ కు పవన్ కళ్యాణ్ ను ఎందుకు తీసుకువెళ్లలేదో చెప్పాలని మంత్రి రోజా ప్రశ్నించారు. అక్కడకు పవన్ వెళ్తే లోకేష్ స్థాయి తగ్గిపోతుందని భయపడి తీసుకువెళ్లలేదని మంత్రి రోజా షాకింగ్ కామెంట్స్ చేశారు. కక్ష సాధింపు చర్యలతో పెట్టుబడిదారులు వెనక్కు వైయస్ జగన్ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగ్గా ఉండడంతో రాష్ట్రంలో పెట్టుబడులు దండిగా వచ్చాయని రోజా పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపైన కక్ష సాధింపు చర్యలకు దిగుతుండడంతో పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకు రావడం లేదని రోజా అభిప్రాయం వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలో ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరు ముందుకు వస్తారు అంటూ నిలదీశారు. జగన్ పాలనలోనే మూడు పోర్టుల పనులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉన్నప్పుడే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మచిలీపట్నం, మూల పట్నం, రామాయపట్నం మూడు పోర్టుల పనులు చేపట్టారని భోగాపురం ఎయిర్పోర్ట్ పనులను జగన్ హయాంలోని 35 శాతం పూర్తి చేశారని మాజీ మంత్రి రోజా పేర్కొన్నారు. గత జగన్ పాలనలో మూడు పోర్టుల పనులు పరుగులు పెట్టించారన్నారు. జగన్ ను చూసి అదానీ, అంబానీ వస్తే .. చంద్రబాబును చూసి ఎవరొచ్చారు వైఎస్ జగన్ ను చూసి అదానీ, అంబానీ, జిందాల్ పెట్టుబడులు పెట్టేందుకు ఏపీకి వచ్చారని, చంద్రబాబు పాలనలో ఒక్కరైనా ఏపీ ముఖం చూసారా అని ప్రశ్నించారు ఇక చంద్రబాబు ఏ ముఖం పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ కు వస్తున్నారు. ప్రజలకు ఏం చెప్పాలనుకుంటున్నారు అంటూ రోజా చంద్రబాబును టార్గెట్ చేశారు.

## టీడీపీ ఎమ్మెల్యేపై దాడి

గత ఎన్నికల్లో ఈ డివిజన్ నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం ఆయన నగర టీడీపీ ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. తమకు తెలియకుండా ఎమ్మెల్యే ప్రయివేటు కార్యక్రమానికి హాజరు కావటం పైన ఇంతియాజ్, ఫైరోజ్ సోదరులతో పాటుగా ఆయన సమీప బంధువు రియాజ్ వేదిక పైన ఉండగానే నజీర్ అహ్మద్ ను నిలదీసారు. ఎమ్మెల్యే వారిని హెచ్చరించారు. ఇంతలో ఫైరోజ్, ఇంతియాజ్ ఎమ్మెల్యే పై దాడికి ప్రయత్నం చేసారు. చొక్కా పట్టుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని ఎమ్మెల్యే కు రక్షణగా నిలిచారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ ఘటనలో ఎమ్మెల్యేకు స్వల్ప గాయాలు అయినట్లు చెబుతున్నారు. ఈ సంఘటనతో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఒక్కసారిగా తెలుగు తమ్ముళ్ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. నియోజకవర్గం లో టీడీపీలో ఉన్న వర్గ విభేదాలు దాడుల వరకు వెళ్లటం పైన పార్టీలో చర్చ మొదలైంది. ఈ ఘటన పైన పార్టీ నాయకత్వం ఆరా తీసినట్లు సమాచారం.

## అమరావతిని మూడేళ్లలో

అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన మంత్రి నేలపాడు సమీపంలో ఉన్న అడ్మినిస్ట్రేటివ్ టవర్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన ఇప్పటివరకు రాజధాని అమరావతి నిర్మాణంలో 40 పనులకు టెండర్లు పిలిచామని తెలిపారు.

**రాజధానిని ప్రపంచంలో ఒకటిగా గుర్తించేలా ప్లాన్ :** రాజధానిని ప్రపంచంలో ఒకటిగా చేయాలన్న ఉద్దేశంతో ఐకానిక్ భవనాల డిజైన్లను నార్మన్ పోస్టర్ చేత చేయించామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అరాచక పాలన సాగిందని వైసీపీ ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి రాజధానిని నాశనం చేసిందని మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ పైన కక్షతో గత ప్రభుత్వం రాజధాని నిర్మాణాలను ఆపివేసిందని నారాయణ ఆరోపించారు.

**అసెంబ్లీని మల్టీ పర్పస్ లో టూరిస్ట్ స్పాట్ గా మార్చేలా డిజైన్లు :** 2019 ముందే రాజధానిలో అధికారులు, ఉద్యోగులు, జడ్జీల కోసం మొత్తం 4053 అపార్ట్మెంట్ల పనులు ప్రారంభించామని వాటన్నింటిని గత వైసిపి ప్రభుత్వం మధ్యలోనే ఆపివేసిందని అన్నారు మంత్రి నారాయణ. ఇక రాజధానిలో అసెంబ్లీని 250 మీటర్ల ఎత్తులో నిర్మించి అసెంబ్లీ నిర్వహించినప్పుడు తప్ప మిగిలిన రోజుల్లో టూరిజం స్పాట్ గా మార్చాలని డిజైన్లను రూపొందించామని మంత్రి నారాయణ వెల్లడించారు.

**రాష్ట్ర స్థాయి అధికారులు ఒకేచోట ఉండేలా అడ్మినిస్ట్రేటివ్ టవర్లు :** విద్యుత్ లైన్లు, డ్రైనేజీలు, తాగునీటి పైప్లైన్లు ఏవి బయటకు కనబడకుండా అండర్ గ్రౌండ్ లో ఉండేలాగా రూపొందించమని నారాయణ పేర్కొన్నారు. ఇక రాష్ట్రస్థాయి అధికారులు ఒకే చోట ఉండే విధంగా ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్లు డిజైన్ చేశామని మంత్రి నారాయణ తెలిపారు. న్యాయపరమైన సమస్యలతో అమరావతి పనులు ఆలస్యం అయ్యాయని ఇక వచ్చే నెల నుంచి అమరావతి నిర్మాణ పనులలో దూకుడు కొనసాగుతుందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

**అమరావతికి వరద ముప్పు తప్పించేందుకు సర్కార్ కీలక అడుగు..!**

అమరావతి రాజదాని ప్రాంతాన్ని కృష్ణా నది వరదల నుంచి రక్షించేందుకు గతంలో కొండవీటి వాగు ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. అయితే దీంతో వరదలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్టే వేయడం సాధ్యం కాదన్న అంచనాల నేపథ్యంలో అమరావతి రాజధాని నిర్మాణానికి సిద్ధమవుతున్న ప్రభుత్వానికి రుణాలు ఇవ్వబోతున్న ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంకులు పలు సూచనలు చేశాయి. ఇందులో భాగంగా ప్రభుత్వం రాజధానిలో కొండవీటి వాగు ఎత్తిపోతల పథకానికి అదనంగా మరో ఎత్తిపోతల పథకం నిర్మించేందుకు సిద్ధమవుతోంది. కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం పక్కనే మరో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నిర్మాణం కోసం డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారుల్ని ప్రభుత్వం ఆదేశించింది. 7350 క్యూసెక్కుల సామర్థ్యంతో ఈ కొత్త ఎత్తిపోతల పథకానికి డీపీఆర్ తయారు చేయబోతున్నారు. దీనికి అమరావతి డెవలప్మెంట్ కార్పోరేషన్ ఏడీసీఎల్ టెండర్లను కూడా ఆహ్వానించింది. ఫిబ్రవరి 14 వరకూ టెండర్లు ఆహ్వానించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం కొండవీటి వాగు ఎత్తిపోతల పథకాన్ని రూ.237 కోట్లతో కేవలం 18 నెలల్లోనే పూర్తి చేసింది. దీంతో ఇప్పుడు కొత్త ఎత్తిపోతల పథకాన్ని సైతం వేగంగా పూర్తి చేయడం ద్వారా వరదల్ని నివారించనున్నారు.

## రోడ్ మ్యాప్ ఫిక్స్ !

సమయంలో జనసేన పొలిటికల్ అజెండాను పవన్ ప్రకటించనున్నారు. పార్టీ పదేళ్ల ప్రస్థానం గురించి వివరిస్తూ.. భవిష్యత్ లక్ష్యాలను స్పష్టం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. అదే సమయంలో రాజకీయంగా ఎలాంటి పరిస్థితులు వచ్చినా.. ప్రభుత్వం లో ఉన్నా..లేకున్నా జనసేన రాజకీయ పాత్ర పైనా పవన్ క్లారిటీ ఇస్తారని పార్టీ వర్గాల సమాచారం.

**భవిష్యత్ కార్యాచరణ :** ప్రభుత్వంలో ఉన్న సమయంలో పొత్తుల విషయంలో ఎలాంటి జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలనే అంశం పైన పవన్ ప్రత్యేకంగా పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేయనున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉండటంతో బాధ్యత కలిగిన మిత్రపక్షంగా జనసేన పాత్ర గురించి వివరించనున్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాల గురించి ప్రస్తావిస్తూనే...పార్టీ కేడర్ కు పవన్ స్పష్టత ఇస్తారని తెలు స్తోంది. అదే సమయంలో పార్టీ కేడర్ కు భరోసా కల్పిస్తూ పవన్ రాజకీయ తీర్మానం ఉండేలా చర్చ లు జరుగుతున్నాయి. పిఠాపురం వేదికగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడు పవన్ తన రాజకీయ అజెండాను స్పష్టం చేస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. దీంతో, జనసేన ప్లీనరీ వేదికగా జరిగే నిర్ణయాల పైన పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ పెరుగుతోంది.

## వైసీపీ మీద కొడాలి బాంబు ?



వైసీపీ సీనియర్ నేత రాజ్యసభలో ఆ పార్టీ నాయకుడు అయిన వి విజయసాయిరెడ్డి తాను రాజకీయాలకూ వైసీపీకి గుడ్ బై కొడుతున్నట్లుగా ప్రకటించడం సంచలనం రేపింది. వైసీపీలో రాజీనామాల పరంపర కొనసాగుతోంది. చిన్నా చితకా లీడర్లు కాదు పునాదుల నుంచి ఉన్న వారే వైసీపీకి గుడ్ బై కొట్టేస్తున్నారు. దానికి వారి కారణాలు వారికి ఉన్నాయని అంటున్నారు. ఎవరూ అనుకోని కలలో సైతం ఊహించలేని బిగ్ షాట్స్ పార్టీకి రాజీనామా అంటున్నారు. శుక్రవారం పొద్దు పోయాక వైసీపీ సీనియర్ నేత రాజ్యసభలో ఆ పార్టీ నాయకుడు అయిన వి విజయసాయిరెడ్డి తాను రాజకీయాలకూ వైసీపీకి గుడ్ బై కొడుతున్నట్లుగా ప్రకటించడం సంచలనం రేపింది. దాంతో ఆ విషయం నుంచి వైసీపీ శ్రేణులు పూర్తిగా జీర్ణించుకునే లోపులోనే మరో వార్త సోషల్ మీడియాలో వైరల్ అయింది. అదేంటి అంటే వైసీపీ కి రాజకీయాలకు దూరం అవుతున్నానని ఫైర్ బ్రాండ్ మాజీ మంత్రి అయిన కొడాలి నాని ప్రకటించారు అన్నది. ఈ న్యూస్ చాలా తొందరలోనే స్ప్రెడ్ అయి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కొడాలి నాని తాను అనారోగ్య కారణాల వల్లనే పార్టీకి దూరం అవుతున్నట్లుగా పేర్కొన్నారు. దీంతో పాటుగా తనను ఇంతకాలం ఆదరించిన గుడివాడ ప్రజలకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నట్లు కూడా పేర్కొన్నారు. అయితే ఈ వార్త వైరల్ అవుతున్న నేపథ్యంలో కొడాలి నాని సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తాను పార్టీని వీడడం లేదని ఆయన ఖండించారు. తన పేరుతో వైరల్ అవుతున్న ట్వీట్ ఫేక్ అని ఆయన కొట్టిపారేశారు దానిని ఎవరూ నమ్మవద్దని ఆయన స్పష్టం చేసారు. మొత్తం మీద చూస్తూంటే వైసీపీలో ఉన్న నేతల మీద ఈ రకమైన ప్రచారం సాగుతూడడంతో ఏది నిజం ఏది ఫేక్ అన్నది కూడా పార్టీ వర్గాలకు అంతు పట్టడం లేదు. పార్టీలో ఎవరు ఉంటారో ఎవరు ఉండరో తెలియక క్యాడర్ అయితే తికమక పడుతోంది. నాయకులు మూగ నోము పట్టడంతో వారి మీద వచ్చే వార్తలు నిజం అని అనుకునే ప్రమాదం ఉంది అంటున్నారు వైసీపీ యాక్టివ్ అయితేనే తప్ప ఈ రకమైన రచ్చకు తెర పడదని అంటున్నారు. ఏది ఏమైనా వైసీపీలో ఇపుడు రాజీనామాల పర్వం కొనసాగుతోంది అని అంటున్నారు. చూడాలి మరి ఫ్యాన్ పార్టీలో ముందు ముందు ఏమేమి జరుగుతాయో.

### ప్రైవేట్ స్కూల్లో 25శాతం ఇచ్చేలా ప్రభుత్వం

## నోటిఫికేషన్ రిలీజ్ చెయ్యాలి

**పెస్పా సంఘం విద్యాశాఖా మంత్రి లోకేష్ పుట్టినరోజు ఎమ్మెల్యే ఆదిరెడ్డిచే కేకుకట్టింగ్ ప్రతినిధి కొమ్ముసత్తిబాబు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా ఉచిత విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం తరఫున ఘనంగా కొమ్ము సత్తిబాబు ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. రాజమహేంద్రవరం నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు మాజీ గుడా చైర్మన్ గన్నికృష్ణ చేతుల మీదుగా కేక్ కట్ చేసి సభ్యులకు పంచారు. పెస్పా సంఘం ప్రతినిధుల కొమ్ము సత్తిబాబు మాట్లాడుతూ ఉచిత విద్యార్థి తల్లితండ్రులు లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టిఈ 12.1C ఉచిత విద్యను ప్రైవేట్ స్కూల్లో 25% ఇప్పించాలని రానన్న రోజుల్లో నోటిఫికేషన్ రిలీజ్ చేయాలని కోరడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు బాసటగా నిలుస్తున్న నారా లోకేష్ బాబు భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహిస్తూ ఆంధ్ర రాష్ట్ర విద్యాభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల సంఘం వైస్ ప్రెసిడెంట్ నగేష్ , సెక్రెటరీ అనంతవరపు సుధీర్, జాయింట్ సెక్రెటరీలు భాస్కర్, రవికుమార్,ముఖ్య సలహాదారులు శ్రీనివాస్, ములగాడ బాబ్జి, ముఖ్య నాయకులు,కాకర శంకర్,షేక్ కరీముల్లా, ట్రెజరర్ కందికొండ దేవి, కోట్ ట్రెజరర్ జజ్జనని తేజస్విని,ములగాడ అరుణ,కోడూరి దుర్గ భవాని, దుర్గ, లక్ష్మి, సత్య, లోవ, మల్లేశ్వరి, తల్లిదండ్రులందరూ పాల్గొన్నారు.

### కోరుకొండ నరసన్న

## ఆలయ అభివృద్ధికి చర్యలు



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** కోరుకొండలో స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయం అభివృద్ధికి డిపిఆర్ లు తయారు చేయాలన శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం అన్నవరం దేవస్థానం అధికారులు రామకృష్ణ,ఉదయ్ కుమార్ శాసనసభ్యులకు డిపిఆర్లను అందించారు. శుక్రవారం శాసనసభ్యులు బత్తుల వాటిని పరిశీలించిన నరసన్న ఆలయఅభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వనిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ డిపిఆర్ లను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి, త్వరితగతిన నిధులు మంజూరు చేసేలా చూస్తానన్నారు. టెంపుల్ టూరిజం ద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజంశాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. అదేవిధంగా మండలంలోని కణుపూరు దేవాలయం అభివృద్ధికి డిపిఆర్ తయారుచేయాలని,కొండ క్రిందన అర్ధనారీశ్వరుల విగ్రహం ఏర్పాటుచేసి భక్తులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నవరం దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులను బత్తుల ఆదేశించినట్లు తెలిపారు.

### అల్లూరి జిల్లాలో

## మావోయిస్టు కమాండర్ అరెస్ట్



**పాడేరు/చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కల్లేరు గ్రామ శివారు ప్రాంతం ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతంలో పోలీసులు మావోయిస్టు కమాండర్ ను అదుపులోకి తీసుకున్నారు ఈవిషయాన్ని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ శుక్రవారం విలేకరుల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. అరెస్ట్ అయిన వ్యక్తి కొవ్వసి సోమడ అలియాస్ ముఖేష్ (33)ఈయన మావోయిస్టు పార్టీ దళ కమాండర్ అని ఈ వ్యక్తి ఛత్తీస్గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లా కు చెందిన వ్యక్తి అని తెలిపారు. 14 సంవత్సరాల వయసులో మావోయిస్టు పార్టీ లో చేరిన సోమాడ మొదటగా కుంట ఏరియా అగ్రికల్చర్ కమిటీ మెంబర్ గా పనిచేసాడని తెలిపారు. 2016వరకు పార్టీ మెంబర్ గా ఉన్న ఈయన తర్వాత కమాండర్ గా ఎదిగడని వివరించారు. సోమడ్ పై మూడు లక్షల రివార్డ్ ఉందని తెలిపారు. ఈయన పలు మావోయిస్టు పార్టీ విధ్వంస కార్యక్రమాల్లో పాల్గొన్నారని వివరించారు. ఆంధ్ర ఒరిస్సా రాష్ట్రాల పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన కూంబింగ్ లో సోమాద ను పట్టుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈయనను పట్టుకునే క్రమంలో పోలీసులపై మందు గుండు సామాగ్రిని ఉపయోగించడం జరిగింది ఈ ఎదురుదాడి లో పట్టుబడ్డాడని తెలిపారు. ఈ అరెస్ట్ తో మావోయిస్టు కార్యకలాపాలకు గణనీయంగా అడ్డుకట్ట వేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో మావోల అణిచివేతకు పోలీసులు కృషి చేస్తున్నారని ఎవరైనా మావోయిస్టులకు సహకరిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



### బాలికల జాతీయ దినోత్సవ సందర్భంగా

## పేద విద్యార్థినికి ఆర్థికసాయం

**- మంత్రి సుభాష్**

**రామచంద్రపురం మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** గొల్ల చెరువు గ్రామ నివాసిని సూరముడి రిషిత చదువుకు ఆమె తండ్రి పిన్నిల సహాయ సహకారాలు అందించకపోవడంతో ఆ అమ్మాయి చదువుకు దూరం అవుతుందని స్థానిక నాయకులు మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి వెంటనే స్పందించి ఆ విద్యార్థిని చదువుక య్య ఖర్చులను నేను చూసుకుంటానని వెంటనే విద్యార్థిని వి ఎస్ ఎం కాలేజీలో హాస్టల్ లో చేరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. తక్షణ సాయం కింద 10వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు

**తెలుగు టీచర్ భారతికి డాక్టరేట్**

**ఆత్మకూరు అర్బన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వేలూరు. భారతికి యోగి వేమన విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేశారు. విశ్వవిద్యాలయం తెలుగు ప్రొఫెసర్గా ఉంటూ ఒక శతాబ్దపు రాయలసీమ కథానిక స్త్రీఅనే అంశంపై వీరు చేసిన పరిశోధనకు విశ్వావిద్యాలయం వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రస్తుతం ఆత్మకూరు బాలికోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్నారు. భారతికి డాక్టరేట్ లభించడంపై పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తపరచారు.

### పశుపోషకులకు రాష్ట్ర ప్రభుత్వం

## అత్యంత ప్రాధాన్యత



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పశు పోషకులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తోందని, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి కే.గంగవరం మండలం సత్యవాడ గ్రామంలో పర్యటించి పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం పశుపోషకులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, తగిన నిధులు కేటాయిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తోందన్నారు. పశువుల ఆరోగ్యానికి, ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి, పశుపోషణ ఖర్చులు తగ్గించడానికి, పశుసంవర్ధన సేవలను పశుపోషకులకు మరింత చేరువు చేయడానికి జనవరి 31 వరకు అన్ని గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతోందని, పశుపోషకులందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో తేలికపాటి శస్త్ర చికిత్సలు, గర్భకోస వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించడం, ఎదలో ఉన్న పశువులను గుర్తించి కృత్రిమ గర్భధారణ చేయడం, చూడి పరీక్షలు నిర్వహించి శాస్త్రీయ సూచనలు ఇవ్వడం లాంటివి చేస్తారన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధి చెంది పాల ఉత్పత్తి ఎక్కువగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. పశు ఆరోగ్య సంరక్షణలో భాగంగా అన్ని గ్రామాలలో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా అందించడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని పశు పోషకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులు ప్రమాదవశాత్తు మరణించిన యెడల పశు పోషకులు ఆర్థికంగా నష్టపోకుండా పశువులకు బీమా తీసుకోవాలన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ మేలు జాతి పెయ్యదూడలు పుట్టించడం ద్వారా గ్రామాలలో మేలు జాతి పశుసంపదను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా నామమాత్రపు ఫీజుతో లింగ నిర్ధారిత వీర్యాన్ని అందిస్తోందని, పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. పశుపోషకులకు 70% రాయితీపై పశుగ్రాస విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరుగు తోందన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో గతంలో కొంతమంది భూములను కబ్జా చేశారని,వారి నుంచి భూమిని తిరిగి తీసుకొని అర్హులైన రైతులకు అందించేలా చర్యలు చేపడతామన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని మంత్రి కొనియాడారు. అనంతరం మంత్రి మినరల్ మిక్సర్ పౌడర్,కాల్షియల్ టానిక్స్ తదితరాలను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఉపసంచాకులు మూర్తి, సహాయ సంచాలకులు కృష్ణ, ఎంపీపీ పంపన నాగమణి, సత్యవాడ గ్రామ సర్పంచ్ సలాది వెంకన్న, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### కోటిపల్లి- నరసాపురం రైల్వేలైన్, రైల్వేట్రాక్ ఏర్పాటు

## పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ అర్.మహేష్కుమార్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** కోటిపల్లి– నరసాపురం రైల్వే లైన్, రైల్వే ట్రాక్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని సానపల్లిలంక గ్రామంలో రైల్వే ట్రాక్ నిర్మాణ పనులు పిల్లర్లు ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ రైల్వే లైన్ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు రెవెన్యూ రికార్డులు రైల్వే ట్రాక్ అలైన్మెంట్లు ను మ్యాప్ లో ఆధారంగా పరిశీలించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన రైతులు పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చా రు. వీటిపై చర్చించి పరిష్కా రానికి తగు చర్యలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో కొత్తపేట రెవిన్యూ డివిజనల్ అధికారి పి శ్రీకర్, స్థానిక తాసిల్దార్ సిహెచ్ నాగలక్ష్మమ్మ , రెవిన్యూ ఇన్స్పె క్టర్ ఎం ఎస్ రాయుడు, తదితరులు పాల్గొన్నారు

### కత్తిపూడిలో

## రోడ్డు రవాణా శాఖ 'వాక్ తాన్'




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 36వ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా కాకినాడ జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీధర్ ఆదేశాల మేరకు కత్తిపూడి రవాణాశాఖ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలో శుక్రవారం "వాక్ తాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహనాలను నడిపేటప్పుడు ఖచ్చితంగా శిరస్త్రాణం ధరించాలని, సీటు బెల్టు పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని వంటి భద్రత నియమాలు గురించి వివరిస్తూ కత్తిపూడి ప్రధాన కూడలి పొడవునా సుమారు 350 మంది కళాశాల విద్యార్థులు ఈ వాక్ తాన్ నిర్వహిస్తూ ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఆర్టీవో శివారెడ్డి, కత్తిపూడి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి మ.శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయిబాబు, అన్నవరం ఎస్ఐ. జి.శ్రీహరిబాబు, ఆయన సిబ్బంది పాల్గొన్నారు.

### సత్య వెంకటరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## పలు సేవా కార్యక్రమాలు



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** కష్టాల్లో ఉన్నవారికి అండగా మా సత్య వెంకటరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నిలుస్తుందని మాదేటి శ్రీనివాసరావు అన్నారు అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలా పురంలో హరిమనో వికాస కేంద్రంలో సత్య వెంకట రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగులకు భోజనాలు పంపిణీ చేశారు. మాదేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు అండగా నిలవాలనే సంకల్పంతో మా ట్రస్ట్ స్థాపించామన్నారు. ఈప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని ఇంకముందు ఇంకా అనేక సేవా కార్యక్ర మాలు చేపడతామని తెలిపారు.

### అధ్వానంగా బాల బాలికల

## స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్

**విషయం తెలుసుకుని ఆకస్మిక తనిఖీ చేసిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్ర పురం నియోజక వర్గం, రామచంద్రపురం పట్టణంలో స్థానిక స్టివెల్ పేటలో ఉన్న బాల బాలికల హాస్టల్ పరిస్థితి అధ్వణంగా వుంది. ఈ విషయంపై హాస్టల్ సిబ్బంది ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లాటం తో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా విద్యార్థులతో మంత్రి హాస్టల్ పరిస్థితిపై అరా తీశారు. విద్యార్థులు అందరూ మంత్రి సుభాష్ కు హాస్టల్ వున్న అనేక ఇబ్బందులు గురించి ఆవేదనతో తెలిపారు. అందులో ప్రధానమైన అంశం వర్షం వస్తే హాస్టల్ వున్న రూమ్లు మొత్తం అన్ని నీళ్లుతో నిండిపోతుందని, చదువు కోవడానికి వెలులేకుండా ఉంటుందని, కనీసం నిద్రపోవడానికి కూడా అవకాశం లేకుం డా ఉందని బాలికలు మంత్రి సుభాష్కు తెలియజేయడం జరిగింది. అలానే హాస్టల్ చుట్టూ కొంపౌండ్ వాళ్ళు హైట్ లేదని,వీటితో పాటు చదువు కోవడానికి సరిపడ వెలుతురు లేకుండా లైట్స్ కూడా లేవని మంత్రి కి చెప్పారు. అతి ముఖ్య ప్రధాన అంశంగా ఇక్కడ వున్న అందరికి సరిపడ బాత్ రూమ్లు లేకపోవడం వలన రేడి అయి స్కూల్ కి,కాలేజీ కి వెళ్ళడానికి టైమ్ సరిపోవడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల యొక్క ఆవేదన అర్థం చేసుకున్న మంత్రి సుభాష్ చలించిపోయి మొత్తం హాస్టల్ని అంతా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఈ హాస్టల్ మరమ్మతులు నిమిత్తం మొన్న ఇచ్చిన 16 లక్షలు నిధులు సమాకుర్చమని అయితే ఇక్కడ చూసిన వెంటనే పిల్లలు చూసి జాలి వేసిందని,కనీస వసతులు లేకపోతే చదువు మీద ద్రుష్టి పెట్టలేరని కాబట్టి మొన్న ఏర్పాటు చేసిన 16 లక్షలు నిధులు కాకుండా నూతనంగా అతి తక్కువ కాలంలోనే నూతన భవనం నిర్మాణం చేస్తామని తెలిపారు. అనంతరం ఈ హాస్టల్ని ప్రస్తుత మరియు రాబోయే కాలానికి అనుగు ణంగా నూతన టెక్నాలజీతో అతి తక్కువ కాలం లోనే నూతన భవనం నిర్వహించడం జరుగు తుందని హామీ ఇచ్చారు. అయితే వీలున్నంత త్వరగా విద్యార్థులు సేఫ్టీ దృష్టిలో ఉంచుకోని వెంటనే అద్దె భవనంలో మార్చాలని హాస్టల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంపై విలేకరి అడిగిన ప్రశ్న కు మంత్రి స్పందిస్తూ ఒక సంవత్సరం, లేకపోతే సంవ త్సరం నర లోపల పూర్తి చేస్తామని, అదికూడా కూటమి ప్రభుత్వం లోనే నిర్మించి తీరుతామని అన్నారు.



శనివారం 25/జనవరి/2025
www.viswamvoice.com

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

విశ్వవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

### దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌కు వాడపల్లి వెంకటేశ్వర స్వామి

# చిత్రపటాన్ని అందజేసిన కార్యనిర్వహణ అధికారి



కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్: కోనసీమ తిరుపతి శ్రీ వాడపల్లి వెంకటేశ్వర వారి స్వామి చిత్రపటం అంద చేసిన వాడపల్లి కార్య నిర్వహణధి కారి నూతన దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ బాదేవాదాయ ధర్మాదాయ శాఖ కమిష నర్ధ్యతలు తీసుకున్న రామచంద్ర మోహన్‌ని కలిసిన వాడపల్లి కార్యనిర్వ హణధికారి.

### ఎమ్మెల్సీ తోటను మర్యాదపూర్వకంగా కలిసిన

# గన్నవరం కోఆర్డినేటర్



మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్: పి.గన్నవరం వైఎస్సార్‌సీపీ కో ఆర్డినేటర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గన్నవరపు శ్రీనివాసరావు శుక్రవారం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక విజయలక్ష్మి నగర్లోని వైఎస్సార్ కార్యాలయంలో శ్రీనివాసరావు ఆయన అను చరులతో తోట త్రిమూర్తులును కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛాన్ని అందించారు. ఆయనకు కో ఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించడం పట్ల ఎమ్మెల్సీ తోట హర్షం వ్యక్తం చేసి అభినందన లు తెలిపారు. గన్నవరంలోని స్థానిక నాయకులను సమన్వయం చేసుకుంటూ కార్యకర్తలకు అండగా నిలబడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గన్నవరం నాయకులు తోరం భాస్కరరావు, కొనుకు నాగరాజు, తోరం గౌతమ్, రావూరి బుజ్జి, నక్కా వెంకటేశ్వరరావు, జక్కంపూడి వాసు, సాధనాల రమేష్ పాల్గొన్నారు.



### రహదారి భద్రత

# నియమాలను పాటించండి

నంద్యాల : జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ లో రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై విద్యార్థులకు సీఐ మల్లికార్జున గుప్తా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మల్లికార్జున గుప్తా మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడంతో ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ట్రాఫిక్ రూల్స్‌పై చాలా మందికి అవగాహన ఉందని కానీ నిర్లక్ష్యంతో రూల్స్ ను పాటించడం లేదని ప్రధానంగా హెల్మెట్ ధరించకపోవడంతో అనేక మంది మరణిస్తున్నారన్నారు. రోడ్డుప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పనిచేస్తుందని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సైబర్ క్రైమ్ నేరాల గురించి వివరించారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లపై క్లిక్ చేసేటప్పుడు లేదా డౌన్‌లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని లేదా ఓటీపీలను ఎవరితోనూ పంచుకోకూడదని, మొబైల్ దొంగతనం, సైబర్ క్రైమ్, ఫేక్ లోన్ యాప్స్ మోసాల గురించి వివరించి, వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందస్తు జాగ్రత్తలను వివరించారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, కారు నడిపేవారు, సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మూలమలుపుల వద్ద రోడ్డు దాటకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు.

### బాలికా దినోత్సవం అవగాహన కార్యక్రమం..

# బాలికలకు బంగారు భవితనిద్దాం

### ఐసీడీఎస్ సూపర్వైజర్‌లు పద్మావతి, కుమారి



కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్: సమాజం లో బాలికల సంరక్షణ,అక్రమ రవాణా, బాల్య వివాహ నిర్మూలన, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామా జిక ఎదుగుదల మొదలైన అంశా లపై ఐసీడీఎస్ సూపర్వైజర్‌లు పద్మావతి, కుమారి ఆధ్వర్యంలో బాలికా దినోత్సవం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ర్యాలి జిల్లా పరిషత్ పాఠశాల నందు నిర్వహించిన కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యా యులు, అంగన్వాడీ వర్కర్స్, పౌర సంస్థ, స్వచ్ఛంద సంస్థల అధికారులు హాజరై గ్రామ పురవీధుల్లో స్త్రీ లేకపోతే జనం లేదు,స్త్రీ లేకపోతే గమనం లేదు,స్త్రీ లేకపోతే జీవం లేదు,స్త్రీ లేకపోతే సృష్టి లేదంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కుమారి మాట్లాడు తూ జాతీయ బాలికాదినోత్స వంను పురస్కరిం చుకుని ప్రతి సంవత్సరం జనవరి 24 తేదీన భారతదేశ వ్యాప్తంగా జాతీయ బాలికా దినోత్స వాన్ని జరుపుకుంటుందన్నారు. ఆడపిల్లల హక్కులు, సాధికారత మరియు సమానత్వం గురించి రిమైండర్‌గా పాటిస్తారని ఈ దినోత్సవాన్ని 2008 లో మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రారం భించిందన్నారు. లోతుగా పాతుకుపోయిన లింగ అసమాన తలను పరిష్కరించడానికి మరియు జీవితంలోని ప్రతి రంగంలో బాలికలకు న్యాయమైన అవకాశాలను అందించడానికి మేల్కొలుపు కాల్‌గా పని చేస్తుంద న్నారు. ప్రారంభమైనప్పటి నుండి జాతీయ బాలికా దినోత్సవం స్వరం మరియు లింగ ఆధారిత వివక్ష, బాల్య వివాహాలు, వనరులకు అసమాన ప్రాప్యత వంటి సమ స్యలను లేవనెత్తడానికి ఒక వేదికగా మారింద న్నారు. సుసంపన్నమైన భవిష్యత్తు కోసం ఆడపిల్లల సాధికారత యొక్క ప్రాముఖ్యతను కూడా ప్రోత్సహిస్తుందన్నారు. బాలికల పెరుగు దల మరియు సాధికారతను పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు మరియు విధానాలను ప్రారంభించిందన్నారు. సుకన్య సమృద్ధి యోజన, మరియు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ వంటి వివిధ పథకాలు దేశంలో ఆడపిల్లల సాధికారతకు వెన్నె ముకగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు,ఐసీడీఎస్, రెవెన్యూ, పాఠశాలల ఉపాధ్యాయుల సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకే !



న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : చారిత్రాత్మక రైతు ఉద్యమం జరిగి మూడు సంవత్సరాలు దాటింది. 13 మాసాల పాటు ఢిల్లీ పరిసరాలు కేంద్రంగా దేశవ్యాప్తంగా జరిగిన పోరాటం ముగింపు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఎస్‌కెఎమ్ నాయకత్వానికి రాతపూర్వకంగా హామీ ఇచ్చింది. అప్రజాస్వామికంగా తెచ్చిన మూడు చట్టాలు రద్దు చేస్తామని, సి2o50 శాతం మద్దతు ధరలు చట్టం చేస్తామని, విద్యుత్ చట్ట సవరణ బిల్లు రైతు సంఘాలతో చర్చించి నిర్ణయిస్తామని, ఉద్యమం సందర్భంగా అసువులు బాసిన రైతు కుటుంబాలకు పరిహారం ఇస్తామని ఎస్‌కెఎమ్ నాయకత్వానికి రాతపూర్వకంగా ఇచ్చింది. చట్టాలను వెనక్కి తీసుకుంది. మిగతా హామీలను అమలు పరచకుండా మూడు చట్టాల రూపకర్తలతోను, ఆ విధానాల మద్దతుదారులతోనూ కమిటీని ఏర్పాటు చేసింది. వ్యవసాయ అనుబంధ రంగాలన్నిటిలో అదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగులను సలహాదారులుగా నియమించింది. మూడవసారి ఏర్పడిన మోడీ ప్రభుత్వం కొత్తగా మూడు పథకాలను ప్రకటించింది. ఈ మూడు పథకాల సారాంశం మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడమే ధ్యేయంగా ఉన్నాయి. వాస్తవానికి రద్దయిన చట్టాల కన్నా ఘోరంగా ఉన్నాయి. ఈ స్థితిలో ఎస్‌కెఎమ్ నాయకత్వం మరొక దీర్ఘకాల ఉద్యమానికి సన్నద్ధం అవుతున్నది. ఈ క్రమంలో రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 14న చర్చలకు సిద్ధమయింది.

**డిజిటల్ అగ్రికల్చరల్ మిషన్** : డిజిటల్ రంగంలో విద్య, ఆరోగ్యం, ఆర్థిక, రిటైల్ రంగాలలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని పేర్కొంది. సాంప్రదాయ వ్యవసాయాన్ని సాంకేతిక వ్యవసాయంగా మార్చడం లక్ష్యంగా ప్రకటించింది. మన వ్యవసాయ రంగం ప్రపంచంలో పాడి, జ్యూట్ పప్పుధాన్యాలు ఉత్పత్తిలో మొదటి స్థానంలో, గోధుమ, వరి, వేరుశనగ, కూరగాయలు, పళ్ళు, పత్తి, చెరకు ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉన్నప్పటికీ%౫%చిన్న కమతాల వల్ల సరిపడా ఆదాయం రావడంలేదని పేర్కొంది. వాతావరణ సస్యరక్షణ, సాగునీటి వ్యవస్థ, అధిక ఎరువుల వాడకం సమస్యలు ఎదుర్కొంటున్నదని డిజిటల్ టెక్నాలజీతోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యం అవుతుందని పేర్కొంది. ప్రతి గ్రామంలో బకెటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని అందులో రైతులందరినీ గ్రూప్‌గా ఏర్పరచాలని చెప్పింది. మూడు సంవత్సరాలలో 11 కోట్ల కుటుంబాలను ఈ గ్రూపుల్లో చేర్చడమే లక్ష్యంగా పేర్కొంది. రైతులందరినీ ఒకే గొడుగు కిందకు చేరుస్తుంది. ఈ గొడుగులన్నీ కార్పొరేట్ కంపెనీల అజమాయిషీలోనే వుంటాయి. వ్యవసాయ కార్యకలాపాలన్నీ కంపెనీల అజమాయిషీలోనే నిర్వహించాల్సి వుంటుంది. పేద, మధ్య తరగతి రైతాంగం యావత్తూ కంపెనీలకు బంధీలైపోతారు. రైతులకు అగ్రి స్టాక్ కార్డులు ఇవ్వాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలు, పంట రుణాలు, పశు పోషణ, భూమి సారాలు, వాతావరణ ఫోర్ కాస్ట్, భూమిలో తేమ శాతం, క్రిమి కీటకాల ప్రభావం, క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్స్ అన్నీ దీని ద్వారా నిర్వహించాలని పేర్కొన్నది. ట్రాక్టర్లు, డ్రోన్లు, హార్వెస్టర్లు తదితర అగ్రికల్చరల్ రోబోట్లను ప్రవేశపెట్టాలని పేర్కొంది. భూములన్నీ ఏకీకృతం చేయడం లక్ష్యంగా ఉంది. ఇవన్నీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే తప్ప వేరుగాదు. రెండు దశాబ్దాలకు పూర్వం కుప్పంలో ఇజ్రాయిల్ కంపెనీతో చేసిన ప్రయోగం తప్ప వేరు కాదు.

**నేషనల్ కోపరేటివ్ పాలసీ**

రాష్ట్రాల జాబితాలో ఉన్న సహకార రంగాన్ని కేంద్రం పరిధిలోకి తీసుకున్నది. సహకార మంత్రిత్వ శాఖను ఏర్పరిచింది. జాతీయ సహకార పాలసీని ప్రకటించింది. గ్రామాలలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను బహుళ ప్రయోజన ప్రాథమిక సహకార సంఘాలుగా మారుస్తుంది. ఇప్పటివరకు స్వతంత్ర సహకార సంఘాలుగా పని చేస్తున్న పాల సహకార సంఘాలను, మత్స్య సహకార సంఘాలను వీటితో సంధానం చేస్తుంది. వీటిని ప్రతి పంచాయతీ పరిధిలోనూ ఏర్పాటు చేస్తుంది. ఈ సంఘాలు సామాజిక వ్యవసాయం, పాలు, చేపలు, పరపతి, గోడౌన్ల ఏర్పాటు, ధాన్య సేకరణ, ఎరువులు, విత్తనాలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ బంకులు, మందుల షాపులు ఏర్పాటు చేస్తాయి. కామన్ సర్వీస్ సెంటర్లు, మైక్రో ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పు తాయి. రోబోట్ యంత్రాలు, యంత్రాల హైరింగ్ సెంటర్లు, సోలార్ పరికరాలు ఏర్పాటు చేస్తాయి. ఈ సహకార సంఘాలలో వ్యవసాయం చేసే రైతులు, పాలు పోసే రైతులు, చేపలు పెంచే రైతులు సభ్యులుగా ఉన్నారు. సంఘంలో ఎంత షేరు ధనం ఉన్నా ఒక్కొక్కరికి ఒక్కొక్క ఓటు ఉంటుంది. నూతన చట్టం ప్రకారం ఈ సంఘాలలో ఈ మూడు రంగాలతో వ్యాపారం చేసేవారు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నడిపేవారు, పెట్టుబడులు పెట్టేవారు "ఎ" తరగతి సభ్యులుగా చేరవచ్చు. వీరు 20 శాతం షేరు ధనం కట్టవచ్చు. ఓటింగ్ హక్కు కూడా 20 శాతం ఓట్లు ఉంటాయి. వ్యవసాయం చేసే రైతుకు, పాలు పోసే రైతుకు, చేపలు పెంచే రైతుకు ఒక్కొక్కరికి ఒక్కొక్క ఓటు మాత్రమే ఉంటుంది. ఈ సొసైటీలన్నీ వ్యాపారుల, ప్రోసెసింగ్ యూనిట్ యజమానుల, పెట్టుబడిదారులు అయిన అదానీ, అంబానీ, బేయర్, డూపాండ్, మాన్‌సాంటో, ర్యాలీస్ వంటి వాటి వశం అవుతాయి. ఈ సొసైటీలన్నిటికీ వారి ప్రయోజనాలే ప్రధానం అవుతాయి. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండే ఆర్థిక సంస్థలన్నీ ఈ పథకానికి మద్దతుగా ఉంటాయి. ఇప్పటికే కంపెనీ యాక్ట్‌లోకి వెళ్ళిన విశాఖ డెయిరీ ఎలా నడుస్తున్నదో చూస్తూనే ఉన్నాం. బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వం సంస్థలకు అప్పగించింది. నాబార్డ్ ఐదేళ్లలో 70 వేల సంఘాలను ఏర్పాటు చేసి అగ్రి క్లినిక్స్, అగ్రి బిజినెస్ సెంటర్లుగా అభివృద్ధి చేయాలి. నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు ఇప్పుడున్న డెయిరీలను 46 వేల సొసైటీలతో పాటు మరొక 56 వేల సొసైటీలను ఏర్పాటు చేయాలి. ప్రతి జిల్లాలో డెయిరీ ప్రాజెక్టును నెలకొల్పాలి. జాతీయ ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు 11,500 సొసైటీలు ఏర్పాటు చేయాలి.

**నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ ఆఫ్ అగ్రికల్చరల్ మార్కెటింగ్** : ఏఎంసి చట్టానికి కేంద్రం 12 సవరణలు చేసింది. సవరణలన్నీ కార్పొరేట్ కంపెనీలకు, ఎగుమతిదారులకు, ప్రాసెసింగ్ కంపెనీల యజమానుల ప్రయోజనాల కోసం చేసినవే. గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, ప్రైవేట్ మార్కెట్లకు గుర్తింపు ఇచ్చింది. అన్ని మార్కెట్లకు ఈ ట్రేడింగ్ ప్లాట్‌ఫారాలు ఉండాలి. మార్కెట్ ఫీజులు, మార్కెట్ రుసుము, కమిషన్ చార్జీలు హేతుబద్ధం చేసింది. ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలకు రైతులు నేరుగా వెళితే ఫీజు మినహాయింపు. ఇతర రాష్ట్రాల నుండి ప్రాసెసింగ్‌కు తెచ్చిన సరుకులు ఫీజు మినహాయింపు. యార్డుల వెలుపల పండ్ల వ్యాపారాలు నిషేధించింది. దేశంలో ఉన్న 7057 రెగ్యులేటర్ మార్కెట్లను, 22 వేల గ్రామీణ అగ్రికల్చర్ మార్కెట్లను ఈనామ్ మార్కెట్లుగా మారుస్తుంది. ఏఎంసీల ద్వారానూ, ప్రైవేట్ మార్కెట్ల ద్వారానూ, ఎఫ్.పి.ఓలు, సొసైటీల ద్వారాను ముందస్తు అగ్రిమెంట్ల ద్వారా అమ్మకాలు, కొనుగోళ్ళు చేయవచ్చు. మద్దతు ధరలు గానీ, మద్దతు ధరలకు కొనుగోలు చేయడం గాని, ధరలు పడిపోతే ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కొనుగోళ్లు ఉండవు. పైగా మద్దతు ధరల కోసం ప్రత్యేకంగా ఇన్సూరెన్స్ చేసుకోవచ్చని సలహా ఇచ్చింది. ఇప్పటికే ధరల స్థిరీకరణ విధానం ఎత్తివేసింది. అన్ని రాష్ట్రాలు ఈ విధానాలు అమలు పరచాలని చెప్పింది. 2003లో ఈనామ్ మార్కెట్ల చట్టం చేసింది. ఈనామ్ మార్కెట్ వల్ల ఏ ఒక్క పంటకు ఏ ఒక్క రైతూ ప్రయోజనం పొందిన సందర్భం లేదు. ఇప్పటికే 2 లక్షల టన్నుల సామర్థ్యం కలిగిన గోడౌన్లు అదానికి 30 సంవత్సరాలకు లీజుకు ఇచ్చింది. విజయవాడ నడిబొడ్డున ఉన్న సిడబ్ల్యుసి గోడౌన్ ప్రస్తుతం

**చందనా బ్రదర్స్ గోడౌన్‌గా ఉంది.** : కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎప్పుడూ ఇచ్చిన హామీ అమలుపరిచిన దాఖలాలు లేవు. 2014 ఎన్నికలలో సి2o50 శాతం అమలు పరుస్తామని హామీ ఇచ్చింది. ఎన్నికల అనంతరం సాధ్యం కాదని సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. 2021లో ఎస్‌కెఎమ్ నాయకత్వానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు పరచకుండా ఎగవేసింది. విద్యుత్ చట్టాన్ని యథాతథంగా అమలు చేసేందుకు పూనుకున్నది. కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్లు బకాయిలు రద్దు చేసిన ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బ తింటుందని కబుర్లు చెబుతున్నది. రద్దు చేసిన చట్టాల కన్నా ఘోరమైన పథకాలను నేడు ముందుకు తెచ్చింది. పైగా ఏప్రిల్ ఒకటి నుండి 4 కార్మిక కోడ్‌లను అమలు పరుస్తానని ప్రకటించింది. ఫిబ్రవరి 14న చర్చలు సజావుగా జరగాలన్నా, సి2o50 మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం చేయాలన్నా, రుణ మాఫీ చట్టం సాధించాలన్నా, రైతులకు వ్యవసాయ కార్మికులకు పెన్షన్ చట్టం రావాలన్నా పోరాటాన్ని తీవ్రం చేయాల్సి ఉంది. రైతాంగం, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులతోపాటు అన్ని ట్రేడ్ యూనియన్లను కలుపుకొని జనవరి 26న ర్యాలీలను జయప్రదం చేయాల్సి ఉంది.


# పిచ్చుకమ్మ

కిడ్స్ వాయిస్



నెమ్మదిగా బుల్లి బుల్లి నల్ల కళ్ళు తెరిచి కాంతులు విరజిమ్ముతున్న లోకాన్ని చూసింది. వెచ్చదనంలో కొత్త లోకాన్ని చూస్తూ అలా కాసేపు ఉండిపోయింది. నెమ్మదిగా బాధ తన్నుకు వచ్చింది. ఏంటో అర్థం కాలేదు, అర్థమయ్యేలోపే ఆకాశం నుండి ఓ పెద్ద ఆకారం, (అమ్మ ) వచ్చి, నీకు నేనున్నా అని ధైర్యం చేకూర్చింది. అంతలోనే ఆకలేసింది, అడగకుండానే అమ్మ నోటిని భలే రుచికరమైన వాటితో పూర్తిగా నింపేసింది. అలా రోజుకు బోలెడు బోలెడు సార్లు. ఆకలి తీరేలోపే చలి మొదలైపోయింది. అలా మొదలయిందో లేదో ఇలా అక్క, అన్న అందరూ చుట్టూ చేరి, వెచ్చదనంతో కప్పేసి, మొగ్గ రేఖలంత దగ్గరగా జరిగిపోయి, హాయితో నిద్రపుచ్చారు. ఫాస్ట్ ఫార్వర్డ్ వీడియోలాగా సూర్యుడు పైకీ కిందకీ, చంద్రుడు కిందకీ పైకీ పరుగులెట్టారు. ఒకరోజు పిచ్చుకమ్మకు బాగా ఆకలేసింది, ఎప్పటిలాగే 'పీచుక్ పీచుక్' అంటూ గట్టిగా అరిచి ప్రయత్నించింది. కానీ అమ్మ రాలేదు. చలికి అక్క కోసం రెక్కలు చాపింది అక్క, అన్న ఎవరూ రాలేదు. ఎంతో గారాబంగా పెరిగిన పిచ్చుకమ్మకు ఒక్కసారి ఎవ్వరూ తోడే లేరనిపించింది. ఎటూ దారి కనిపించలేదు. ఏం చెయ్యాలో అర్థం కాలేదు. ఆకలికి ఏడుపొచ్చేసింది. బయటకి ఎలా వెళ్ళాలో, ఎక్కడికి వెళ్ళాలో, అసలు వెళ్ళాలో లేదో కూడా తెలియలేదు. గూడు నుండి బుల్లి తలను బయటకు మెల్లగా పెట్టి కిందకి చూసింది. గుండె దడదడలాడిపోయింది. చచ్చినా ఇక్కడ నుండి కదిలేది లేదు అనుకుంది. కానీ ముందు ఆకలికి చచ్చిపోతానేమో అని కళ్లెమ్మట నీళ్ళు పెట్టుకుంది. కళ్ళు తుడుచుకుని, గూడు చివరకి మెల్లిమెల్లిగా వెళ్ళి కిందకి చూడసాగింది. ఇంతలో పెద్ద గాలి, కొమ్మ కదిలిపోయి గబుక్కున బయటకు జారిపోయింది. పడిపోతోంది అని అర్థమైంది. అయినా కళ్ళు తెరిచే ధైర్యం చెయ్యలేదు. అలా కిందకి సెకనుకి లక్ష కిలోమీటర్ల వేగంగా పడిపోతోంది. ఏ క్షణానైనా నేల తగిలేస్తుంది. అమ్మ, అన్న, అక్క, వెచ్చదనం, ఫేవరెట్ ఎరుపు రంగు తిండి, కళ్ల ముందు బ్లాక్ అండ్ వైట్ రీల్‌లా వేగంగా తిరిగాయి. కళ్ళు తెరిచేసింది. రెండు అడుగుల దూరంలోనే నేల! గుండె ఆగిపోయింది. భయంతో తన వంట్లోని ఓ భాగాన్ని కిందకి గట్టిగా కొట్టింది. నేల మరింత వేగంగా దగ్గరగా వచ్చేస్తోంది. కళ్ళు మూసుకుని, ఇంకా గట్టిగా కొట్టింది. పైన వీచే గాలి హఠాత్తుగా కింద వీచింది. కళ్ళు తెరిచి చూస్తే నేల కిందకి వెళ్ళిపోతోంది. వింతగా హాయిగా అనిపించింది. తనను పైకి లాగుతున్నది రెక్కలు అని.. ఆశ్చర్యంగా తనకు రెక్కలు ఉన్నాయని రియలైజ్ అయ్యింది పిచ్చుకమ్మ. దారిలో చెట్టుపై అమ్మ తెచ్చే ఎర్ర రంగు తిండి కనిపించగానే ఏమీ ఆలోచించకుండా, దాన్ని పట్టేసుకుని తినేసింది. పైకి వెళ్లే కొద్దీ అక్క ఇచ్చే వెచ్చదనం చేరువవుతోంది. ఆ ఫీలింగ్, అందరినీ నమ్మేసే బుల్లి పిల్లాడి మనసంత నచ్చేసింది. సాహసవంతంగా, ధైర్యంగా తను మొదటిసారిగా గాల్లో ఆనందంతో జురు జురు మంటూ పల్టీలు కొట్టింది. ఆరోజు బంగారు పిచ్చుకమ్మ కళ్ళలో మెరిసిన మెరుపుకి ఆకాశం ఉత్సాహంతో ఆనందాల వానలు కురిపిస్తూనే ఉంది.

# బాలికలకు బలవర్ధక ఆహారం



కుటుంబంలో అమ్మాయిలకు ఆహారం విషయంలో అధిక ప్రాధాన్యత ఇవ్వాలి అనేది ఆరోగ్యనిపుణుల మాట. ఎందుకంటే ఎదిగిన ఆడపిల్లలకు రుతుక్రమం సమయంలో కొంత బలహీనపడతారు. అలాగే చదువుల ఒత్తిళ్లు, వ్యాధినిరోధక శక్తి తగ్గడం తదితర కారణాలు బాలికల్ని బలహీనుల్ని చేస్తున్నాయి. వాటిని ఎదుర్కోవాలంటే ఆరోగ్యకరమైన ఆహారమొక్కటే మార్గం. పౌష్టికాహారం శరీరంలో అవయవాల కూర్పు. ఎముకలు, కండరాలు, నరాలు, రక్తం, జీర్ణశక్తి అన్ని వ్యవస్థలను సరిగా పనిచేసేలా చేస్తుంది. సక్రమంగా హార్మోన్లు విడుదలయ్యేందుకు దోహదపడుతుంది. బాలికలు ఆరోగ్యానికి ఉపయోగపడే కొన్ని బలవర్ధకమైన ఆహార పదార్థాల్ని తయారుచేయటం ఎలాగో తెలుసుకుందాం.

**పూల్‌మఖాన కూర..**


కావలసినవి : పూల్‌మఖాన-11/2 కప్పు, నూనె-1/4 కప్పు, జీలకర్ర-స్పూను, హోల్ గరమ్ మసాలా (దాల్చిన చెక్క అంగుళం, రెండు యాలకులు, నాలుగు లవంగములు, బిర్యాని ఆకు), ఉల్లిపాయ ముక్కలు-కప్పు, చీల్చిన పచ్చిమిర్చి-3, కరివేపాకు, అల్లం వెల్లుల్లి పేస్ట్-2 స్పూన్లు, టామాటా- ఒకటి, పెరుగు- 2 స్పూన్లు, ధనియాల పొడి- స్పూను, కారం- 2 స్పూన్లు, ఉప్పు- తగినంత, పసుపు-1/2 స్పూను, జీలకర్ర పొడి-1/2 స్పూను, గరంమసాలా పౌడర్-1/2 స్పూను, వేరుశనగ గుళ్ళు-2 స్పూన్లు, నువ్వులు-స్పూను, పచ్చికొబ్బరి-చిప్పలో సగం

తయారీ : ముందుగా బాండీలో స్పూను నూనె వేడిచేసి, పూల్ మఖాన వేసి, స్టౌ సిమ్‌లో పెట్టి ఐదు నిమిషాలు వేయించాలి. వేగాక వీటిని ప్లేటులోకి తీసుకోవాలి. అదే బాండీలో మిగిలిన నూనె వేడిచేసి జీలకర్ర, హోల్‌గరమ్ మసాలా దోరగా వేయించాలి. తర్వాత ఉల్లి, పచ్చిమిర్చి ముక్కలు, కరివేపాకు, అల్లం వెల్లుల్లి పేస్ట్ పచ్చి వాసన పోయేంత వరకూ వేయించాలి. దానిలో టమాటా గుజ్జు, పెరుగు వేసి కలుపుతూ ఐదు నిమిషాలు ఉడికించాలి. అంచుల్లో నూనె కనిపించినప్పుడు ధనియాల పొడి, ఉప్పు, కారం, పసుపు, జీలకర్ర పొడి, గరం మసాలా వేసి బాగా కలపి మరో రెండు నిమిషాలు ఉడకనివ్వాలి. ఈ లోపల వేరుశనగ గుళ్ళు, నువ్వులు, పచ్చికొబ్బరి ముక్కలు మెత్తగా మిక్సీ పట్టి కూరలో కలపాలి. గరిటెతో తిప్పుతూ నూనె పైకి తేలేంత వరకూ ఉడికించాలి. నూనె కనిపించిన వెంటనే వేయించిన పూల్ మఖాన వేసి కలపాలి.ం




## అభాగ్యులకు అన్నదానం

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** లయన్ కొప్పిశెట్టి లక్ష్మయ్య బ్రహ్మార్పణ్ లయన్స్ ఉచిత అభాగ్యుల భోజన పథకం శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగింది. దాత నున్న విశ్వనాథ దత్తాత్రేయ మూర్తి (దత్తు) శైలజ వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి కుమార్తె, కుమారుడు ఏర్పాటు చేసిన బ్రహ్మార్పణలో అభాగ్యులకు భోజనములు, బిస్కెట్ ప్యాకెట్స్ ఏర్పాటు ఏర్పాటు చేసి ఆహారాన్ని అందించారు. గ్రామంలోని పలువురు అభాగ్యులకు అన్నదానం చేసి అనంతరం స్నాక్స్ ప్యాకెట్లు అందజేశారు. అన్నదానం చేసిన కుటుంబాన్ని తాళ్ళరేవు మండలం లయన్స్ క్లబ్ సభ్యులు నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## తాళ్లరేవులో అత్యధికంగా పొగ మంచు

**- శ్రమజీవులకు పొగ మంచుతో ఇక్కట్లు**

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** శుక్రవారం ఉదయం తాళ్లరేవులో పొగ మంచు అత్యధికంగా ఏర్పడింది. ఉదయం ఎనిమిది గంటల సమయం కావచ్చిన పొగ మంచు ప్రాంతంలో వీడలేదు. పొగ మంచు కారణంగా ఉదయాన్నే పనికి వెళ్లే శ్రమ జీవులకు చాలా ఇబ్బంది ఏర్పడింది. రోజు లానే కాకుండా శుక్రవారం ఉదయం రహదారి కనిపించలేనంత పొగ మంచు ఏర్పడి పాదచారులకు ఉదయాన్నే పొలం పనులకు వెళ్లే రైతులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.


# విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

**కాకినాడ జిల్లా ఎడిషన్**

శనివారం 25/జనవరి/2025
www.viswamvoice.com






## సీతయ్యమ్మపేట పంచాయతీ ఆదాయాన్ని పెంచుకోవాలి

**- రావాల్సిన బకాయిలు రూ. 2,60,000 - పంచాయతీ ఆదాయం నిల్వ రూ.168**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం సీతయ్యమ్మపేట కొత్త పంచాయతీ ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవాలని గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. స్థానిక సచివాలయంలో ఉప సర్పంచ్ తలపంటి తిరుపతిరావు అధ్యక్షతన ఇంఛార్జి కార్యదర్శి యాళ్ళ భోళాశంకరుడు శుక్రవారం మధ్యాహ్నం గ్రామ సభను నిర్వహించారు. 2011 భారత జనగణన గణాంకాల ప్రకారం 329 ఇళ్లతో, 1170 జనాభాతో 163 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ గ్రామంలో మగవారి సంఖ్య 585, ఆడవారి సంఖ్య 585. వీరిలో షెడ్యూల్డ్ కులాల సంఖ్య 22 కాగా షెడ్యూల్డ్ తెగల సంఖ్య 4. పూర్తిగా వసూలైతే రూ. 2,60,000 వరకూ పంచాయతీ ఆదాయం ఉండే ఈ పంచాయతీ ఆదాయం నిల్వ ప్రస్తుతానికి రూ. 168 మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ అభివృద్ధి (జిపిడిపీ) ప్రణాళికా రూపకల్పన గ్రామ సభలో ప్రధానంగా ఆదాయ వనరుల పెంపుదలపై సమాలోచనలు, చర్చలు జరిపారు. ఈ అతి చిన్న పంచాయతీ పరిధిలో కేవలం ఇంటి పన్నులు మినహా ఇతరత్రా ఏ ఆదాయ వనరులు లేకపోవడంతో కొత్త ఆదాయ మార్గాలను అన్వేషించాలని కార్యదర్శి భోళా శంకరుడు సూచించారు. ఇప్పటికే బకాయి ఉన్న ఇంటి పన్నుల బకాయిలను పక్కాగా వసూలు చేయడంతో పాటు కొత్త ఇళ్ళకు ఇంటి పన్నులను, కొత్తగా ఇంటి కుళాయిలకు ఏడాదికి అధమ పక్షం రూ. 365 చొప్పున అయినా పన్నులను విధించాలని, దుకాణాలకు కూడా పన్నులను కొత్తగా విధించాలని కార్యదర్శి సూచించారు. సంత, కూరగాయలు దుకాణాలు లేనందున ఆశీలను వసూలు చేయడం సాధ్యం కాదని కార్యదర్శి స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ పన్నులు నేరుగా ప్రభుత్వానికే చేరుతున్నందున ఇతరత్రా ఆదాయ వనరులు (ఇసుక, కంకర, రాయి వంటి మైనింగ్ కార్యకలాపాలు) లేనందున ప్రస్తుతానికి ఉన్న మూడు ఆదాయ వనరుల పన్నుల



సూళ్ళను పెంచుకునేందుకు ఫిబ్రవరిలో పాలకవర్గం సమావేశంలో పాలకవర్గం తీర్మానిస్తే ఆ ప్రకారం పన్నులను విధించడం సాధ్యం అవుతుందని కార్యదర్శి యాళ్ళ భోళాశంకరుడు గ్రామ సభకు వివరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని, కొత్త పింఛన్లు, రేషన్ కార్డులను మంజూరు చేయాలని, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడుని తాత్కాలికంగా మార్పు చేయాలనీ, పంచాయతీ వ్యయానికి సరిపడునంత ఆదాయం రానందున, అప్పు అవుతున్నందుకు అవసరమైతే పారిశుద్ధ్య నిర్వహణకు వార్డు సభ్యులు ప్రతీ నెలా కొంత మొత్తం చొప్పున విరాళంగా ఇచ్చేందుకు ఆలోచిస్తామనీ, స్మశాన వాటికను అభివృద్ధి చేయాలనీ, గ్రావెల్ రోడ్లు, మురుగు కాల్వలను నిర్మించాలని మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఉగ్గరాల నాగేశ్వరరావు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కోరారు. ఉన్న ఒక్క వాటర్ ట్యాంక్ మెట్లు శిధిలావస్థకు చేరినందున వాటిని పునర్మించాలని,మరో మీటరును అదనంగా ఏర్పాటు చేయాలని ఎలక్ట్రీషన్ కొయ్యా శ్రీను కోరారు. ఈ గ్రామ సభలో మాజీ సర్పంచ్ తోట వెంకటరమణ, వార్డు సభ్యులు కొయ్యా చంద్రరావు, కుక్కా స్వామి, గ్రామ పెద్దలు తోట కృష్ణ, పిర్ల అప్పారావు, కత్తిపూడి సచివాలయం 2 కార్యదర్శి మేడిబోయిన వీరబాబు, డిజిటల్ అసిస్టెంట్ కోగూరి రవి,ఏఎన్ఎం. సుభద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉమా, విద్యా, సంక్షేమ సహాయకురాలు షేక్ షబానా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కబడ్డీ టోర్నమెంట్ విజేతలకు
# ముదునూరి బహుమతులు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సంక్రాంతికి అంబరాన్ని అంటే సంబరాలు జగద్వితమే. ఈ సంబరాల్లో అంతర్భాగమైన గ్రామీణ క్రీడలు మాత్రం ఆ క్రీడాకారులు, ప్రేక్షకుల్లో ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. గ్రామీణమైనా, పట్టణమైనా క్రీడలను నిర్వహించాలంటే అందుకు మహారాజ పోషకులు ఓ కొమ్ము కాయాల్సిందే. కనుమరుగై పోతున్న గ్రామీణ క్రీడలకు జవసత్వాలను కల్పిస్తూ క్రీడల జీర్ణోద్ధరణ చేయాలంటే వధాన్యులు ముందుకు వచ్చి సంకల్పించాల్సిందే. అలా ఆ రాజ వంశీయుడు ఓ కాపు కాయడంతో ధర్మవరంలో జిల్లా కబడ్డీ టోర్నమెంట్ పోటీలు మళ్ళీ జీవం పోసుకున్నాయి. క్రీడాకారుల్లో నూతన జవసత్వాలు పురుడు పోసుకున్నాయి.



దిగ్విజయం అయ్యాయి. ఈ వధాన్యుడే ముదునూరి మురళీకృష్ణం రాజు. ఆ విశేషాలు ఇవీ. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో మూడు రోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ పోటీలు విజయవంతంగా ముగిసాయి. ముదునూరి మురళీకృష్ణం రాజు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మూదునూరి మురళీకృష్ణం రాజు ఆధ్వర్యంలో, ఆయన సౌజన్యంతోనే ఆ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల విజేతలకు శుక్రవారం ఆయనే బహుమతులను అందజేశారు. ఈ క్రీడల్లో ఒమ్మంగి కబడ్డీ బృందం ప్రధమ విజేతగా నిలిచింది. ఈ బృందానికి గోల్డ్ మెడల్, షీల్డ్, రూ. 1,0000 నగదును, ద్వితీయ స్థానంలో నిలిచిన ధర్మవరం బృందానికి సిల్వర్ మెడల్, షీల్డ్, రూ. 7,000 నగదును, తృతీయ విజేతగా నిలిచిన గర్జనపూడి బృందానికి బ్రౌన్ మెడల్, షీల్డ్, రూ. 5,000 ల నగదును మురళీకృష్ణంరాజు బహుకరించారు. అలాగే బెస్ట్ రైడర్ ఒమ్మంగి నరేష్, బెస్ట్ డిఫెండర్ ధర్మవరం సిహెచ్.సాయి, బెస్ట్ ఆల్ రౌండర్ ధర్మవరం కొల్లుబోయిన విష్ణులకు స్పెషల్ షీల్డ్స్ ను ముదునూరి మురళీకృష్ణం రాజు బహూకరించారు. వీరందరినీ అక్కున చేర్చుకుని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడా రంగంలో ఉన్నత స్థానాలను సాధించాలని, మన క్రీడలు ఉన్నత స్థాయికి తీసుకెళ్తూ యువత అత్యున్నత స్థాయిలో ఉండాలనే తన ఆకాంక్షను వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు తనకు ఎంత సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటీ. దొర, ముదునూరి సీతారామరాజు, ఎంపీటీసీ 1 జువ్వల బాబులు, ఎంపీటీసీ 3 నానీపల్లి చంట, వైస్ సర్పంచ్ బొల్లు చిట్టిబాబు, వార్డు సభ్యులు కుప్పిన శ్రీను, దొడ్డిపట్ల శివ, గదుల శివ, గోనగాని గోపి తదితరులు పాల్గొన్నారు.


## సుంకరపాలెంలో పశు ఆరోగ్య శిబిరం

**పాడి పశువులకు వైద్య పరీక్షలు**



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం సుంకరపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాట్లు భాగంగా సుంకరపాలెంలో ఏర్పాటు చేశారు. శిబిరానికి పాడి పశువుల రైతులు తమ పశువులతో వచ్చి వైద్య పరీక్షలు పశువులకు చేయించుకున్నారు. ఈ శిబిరంలో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, పశువుల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధులకు మందుల పంపిణీ నివారణ వైద్య సదుపాయాలు పశువులకు అందించినట్లు అధికారులు తెలిపారు. అధిక సంఖ్యలో పంచాయతీ పరిధిలోని పాడి పశువుల రైతులు తమ పశువులను పరీక్షలు చేయించుకుని సద్వినియోగం చేసుకున్నారు. స్థానిక పాడి పశువుల రైతులు వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యపు ఊపిరి ఓటు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** (మాక్ ఎలక్షన్) 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల రావులపాలెం నందు నమూనా ఎన్నికల ఓటింగ్ ప్రక్రియను పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని శ్రీమతి కె .రామలక్ష్మి నిర్వహించారు. భావి భారత యువతలో ఓటుపట్ల ఆసక్తిని, ఉచ్చుకతను, పెంపొందించుటకు ప్రజాస్వామ్యపు విలువలు కాపాడడంలో ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ జరిగిన మాక్ ఎలక్షన్ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వీరభద్రం మండల విద్యాశాఖ అధికారి బి .శ్రీనివాసరాజు పాఠశాల ఎస్.ఎం.సి .చైర్మన్ నంద సత్యనారాయణ ఈ కార్యక్రమానికి హాజరైనారు .పాఠశాల విద్యార్థి నాయకుడును ఎన్నుకోవడంలో సుమారు 450 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాఠశాలలోని మిగిలిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ నిస్పక్షపాత ఎన్నికలు భారతీయ ప్రజాస్వామ్యానికి ఊపిరి వంటిదని ఉద్ఘాటించారు.

## కొత్తపేట నియోజకవర్గ క్రిస్టియన్ జేఏసి సమావేశానికి
# హాజరైన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆత్రేయపురం గ్రామంలో జరిగిన కొత్తపేట నియోజకవర్గ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ మొదటి వార్షికోత్సవ సమావేశానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే సత్యానందరావుకు జేఏసి ఆధ్వర్యంలో దుశ్శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు,ముళ్లపూడి భాస్కరరావు, కోనాల అంబేద్కర్, చిక్కాల సత్యప్రసాద్, పాలింగి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కూటమి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీనే గెలిపించండి

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపు**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్.డి.ఏ. పార్టీల తరపున పోటీ చేస్తున్న ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ని అత్యధిక ఆధిక్యంతో గెలిపించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపును ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడులోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇప్పటికే అధికారంలో ఉన్న మనకు ఈ ఎన్నికలు మనకు అత్యంత ప్రతిష్టాత్మకం అన్నారు. ఈ అవకాశం చేజారితే ప్రత్యర్థులు గెలవడమే గాక క్రమక్రమంగా బలపడే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల మార్చిలో జరుగబోయే ఈ ఎన్నికల విజయం కూడా మనకే కైవసం కావాలి అన్నారు. నియోజకవర్గంలో 9 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని, వీటి పరిధిలోని 4,968 ఓటర్లను వారు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్ళి, వారిని అడిగి ఒప్పించి, ఆ ఓట్లన్నీ మన అభ్యర్థికే నమోదు అయ్యేలా కృషి చేయాలని సత్యప్రభ కోరారు. రాజశేఖర్ ను మనం గెలిపించుకుంటే మన ప్రాంతం సమస్యల పరిష్కారానికి ముందు ఉంటారని, అందువల్ల మన నియోజకవర్గం నుంచే అత్యధిక ఓట్లు నమోదు కావాలని, అందుకు అవసరమైన కార్యాచరణను అమలు చేయాలని కోరారు. మన అభ్యర్థి ప్రచారానికి సామాజిక మాధ్యమాలను విస్తృతంగా ఉపయోగించు కోవాలి అన్నారు. మన ప్రత్యర్థి ఎవరో ఇప్పటికింకా తెలియకపోయినప్పటికీ గత ఎన్నికల్లో ఎలా అయితే మనం అందరం కలిసి కట్టుగా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి కృషి చేసామో ఇప్పుడు అంతకన్నా



ఎక్కువ శ్రమించి మన అభ్యర్థికి అత్యధిక ఆధిక్యంతో విజయాన్ని సాధించాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపును ఇచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత ఓటుతో అత్యధిక మెజార్టీతో తనని గెలిపించాలని, తన గెలుపు కోసం కూటమి శ్రేణులు విస్తృత ప్రచారం చేయాలని కోరారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ మన అభ్యర్థి రాజశేఖర్ విజయం తథ్యం అన్నారు. అనంతరం సభికులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పనిచేసే విధానం, ఓటింగ్ సరళి, ఓటింగ్ ప్రాధాన్యతా క్రమం, ఓటర్ల వివరాల సేకరణ, ఎన్నికల ప్రచార నిర్వహణ వంటి అంశాలుపై నియోజవర్గ శ్రేణులకు ముఖ్యఅతిథి ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజక వర్గ కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు మరియు ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 26న శంఖవరంలో
# మెగా ఉచిత వైద్య శిబిరం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీ స్వేచ్ఛ ఫౌండేషన్ మూడో వార్షికోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం వినాయకుడి గుడి పక్కన ఉన్న శ్రీ వీర వెంకట సత్యనారాయణ కళ్యాణ మండపంలో 26 వ తేదిన ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు ఫౌండర్, ప్రెసిడెంట్ కర్రీ లక్ష్మి గణేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రినిటీ, గౌతమి కంటి ఆసుపత్రుల వైద్య సహకారంతో నిర్వహిస్తున్న ఈ మెగా వైద్య శిబిరంలో అన్ని దంత, కంటి, కేన్సర్, గుండె, చక్కెర, రక్తం పోటు వ్యాధులు, ఆరోగ్యశ్రీ అన్నిరకముల ఆరోగ్య బీమా సదుపాయం ఉందని, ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంల వరకు నిర్వహించే ఈ ఉచిత మెగా వైద్య శిబిర సేవలను అవసరమైన ప్రతి ఒక్కరు సద్వియోగం చేసుకోవాలని శ్రీ స్వేచ్ఛ ఫౌండేషన్ ఫౌండర్, ప్రెసిడెంట్ కర్రీ లక్ష్మి గణేష్ ఆ ప్రకటనలో కోరారు.

## రోడ్ భద్రత నియమాలు పాటించాలి

**ఎమ్మెల్యే వేగుళ్ళ**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు.మండపేట రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.పెద్ద కాలువ వంతెన వద్ద నుంచి కలువపువ్వు సెంటర్ వరకూ ఆటోల ర్యాలీ నిర్వహిం చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలన్నారు.జిల్లా రవాణా శాఖ అధికారి డి. శ్రీనివాస్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని పేర్కొన్నారు. అతివేగం అనర్థదాయకమని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండపేట మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్. లక్ష్మీ శ్రీదేవి ఏఎస్ఐ చిన్నారావు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



## కోఆర్డినేషన్ సమావేశానికి ఆదివాసీ పెద్దలందరూ హాజరు కావాలి

**దేవీపట్నం,విశ్వం వాయిస్ న్యూస్:** ఫిబ్రవరి 9 వ,తేదీన రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేపట్టాదలసిన ఆదిమ తెగల సాంస్కృతిక సమ్మేళనం – ఆదివాసీల సాంప్రదాయ పండుగలు అనే అంశంపై ముందస్తు కోఆర్డినేషన్ సమావేశానికి జనవరి 26న రంపచోడవరంలోని సోళ్ల బొజ్జి రెడ్డి జిరాక్స్ వద్ద ఆదివారం ఉదయం 11 గంటల నుండి సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. కావున ఆదివాసి పెద్దలందరూ హాజరు కావాలని ఆదిమ తెగల సాంస్కృతిక సాంప్రదాయ పండుగల సమ్మేళనం సమన్వయకర్త తెల్లం శేఖర్ పిలుపునిచ్చారు.
పూర్తి వివరాలకు ఆదిమ తెగల సాంస్కృతిక సాంప్రదాయ పండుగల సమ్మేళనం సమన్వయకర్తలు కత్తుల ఆదిరెడ్డి సెల్:77807 82621,సోడే మురళి సెల్: 96420 67386, సోళ్ల బొజ్జి రెడ్డి సెల్:94949 20473, తెల్లంశేఖర్ సెల్:9491113348, చవలం శుభకృష్ణ సెల్ నెంబర్ 63028 88366 అను వారికి సంప్రదించాలన్నారు.



## హత్యకేసులో నేరం రుజువు కావటంతో వ్యక్తికి జైలుశిక్ష

**రాజానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పుగోదావరిజిల్లా రాజానగరం పోలీస్ స్టేషన్ లో 2020 సంవత్సరంలో హత్య కేసులో నమోదైన క్రైమ్ నెంబర్ 30/2020లో సెక్షన్స్ 302, 307,326 ఐ.పి.సి కింద నమోదు అయిన కేసులో ముద్దాయి అయిన తన్నీరు రాంబాబుకు రాధేయపాలెం గ్రామం రాజానగరం మండలంకు చెందిన కొప్పిరెడ్డి వెంకన్న ను హత్య చేసి,తన్నీరు వెంకన్నబాబు ను గాయపరిచిన కేసులో రాజమహేంద్రవరం 5వ అదనపు సెషన్స్ జడ్జి వారి కోర్టులో విచారణ జరిగి సాక్షుల విచారణ అనంతరం జడ్జి దబ్బిరి విజయ్ గౌతం ముద్దాయిపై నేరం రుజువు కావటంతో జీవితఖైదు జైలు శిక్ష మరియు ఐదు వేల రూపాయలు జరిమానా విధించినారు ఈ కేసు లో ప్రాసిక్యూషన్ తరుపున అప్పటి అదనపు పి.పి శంభు ప్రసాద్,పి.పి లక్ష్మణ్ నాయక్ బలమైన వాదనలు వినిపించడం జరిగింది,రాజానగరం సి.ఐ వీరయ్య గౌడ్ పర్యవేక్షణలో కోర్ట్ కానిస్టేబుల్ దుర్గా ప్రసాద్ సాక్షులు ను ప్రవేశ పెట్టినారు.అప్పటి ఎస్. ఐ నాగబాబు కేసు నమోదు చేసి ముద్దయిని అరెస్టు చేసినారు.సీఐ ఎంవీ సుభాష్ కేసు దర్యాప్తు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు.



# నేడే డాక్టర్ భద్రమ్స్ ఫిల్మ్ హౌస్ 'లోకల్ సెలబ్రిటీ షో'

**25 సాయంత్రం శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో ఏర్పాటు**
**సినీ హాస్యనటుడు డాక్టర్ భద్రం వెల్లడి**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ భద్రమ్స్ ఫిల్మ్ హౌస్ ఆధ్వర్యాన 'లోకల్ సెలబ్రిటీ షో' ఈనెల 25వ తేదీ శనివారం సాయంత్రం 5.30 గంట లకు శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సినీ కమెడియన్ డాక్టర్ భద్రం చెప్పారు. రాష్ట్రమంతటా ఇలాంటి షోస్ నిర్వహించాలని భావించి, తొలిసారిగా కళా సాంస్కృతిక కేంద్రమైన రాజమండ్రిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ గా ఉంటున్న తాను చేసిన ఓ వీడియోతో సినిమాలో అవకాశం వచ్చి నటుడిగా మారానని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరిలో కళ దాగి ఉంటుందని, అది బహిర్గతం చేయడానికి అవకాశాలు ఉండాలని, అందుకే లోకల్ సెలబ్రిటీ షో పేరిట తన సొంత ఊరిలోనే మొదటిగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సంకల్పించామని డా భద్రం చెప్పారు. లోకల్ సెలబ్రిటీ షో గురించి చెప్పినవెంటనే మంత్రి కందుల దుర్గేష్ వెన్నుతట్టి ప్రోత్సహించి, రాష్ట్రమంతటా నిర్వహించాలని సూచించారని, అలాగే సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కూడా సహకారం అందిస్తానని చెప్పారని ఆయన వివరిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు. ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ మెయిన్ స్పాన్సర్ గా ముందుకు వచ్చిందని, అలాగే పలు సంస్థలు కూడా ముందుకు వచ్చాయని ఆయన చెప్పారు. నటించాలనే కోరిక ఉన్నవాళ్లు, పాటలు పాడేవాళ్లు ఈ షోకి విచ్చేసి ప్రదర్శనలు ఇవ్వవచ్చని, ఇప్పటికే చాలామంది రావడానికి సంసిద్ధత వ్యక్తం చేశారని డా భద్రం తెలిపారు. పలువురు నటులు, దర్శకులు కూడా సెలబ్రిటీ షో కి వస్తున్నారని తెలిపారు. ఈవెంట్స్, క్యాస్టింగ్, ప్రొడక్షన్ విభాగాల్లోకి ఎంపిక చేస్తామని చెప్పారు. సాధారణంగా సినిమాల్లో నటించాలంటే హైదరాబాద్ వెళ్లి, రూమ్ అద్దెకు తీసుకుని అన్ని ఆఫీసుల చుట్టూ తిరగాలని, అలా తిరిగినా సరే, అవకాశం ఎప్పుడు వస్తుందో కూడా చెప్పలేని పరిస్థితి నెలకొంటుందని ఆయన అన్నారు. అందుకే ఇలాంటి షోస్ ద్వారా ఫోటోలు, వివరాలు సేకరించి, హైదరాబాద్ లో అందరికీ అందజేసి, పిలుపు వస్తే వెళ్లేలా చేస్తామని దీని వలన వ్యవ ప్రయాసలు పడాల్సిన అవసరం ఉండదని డా భద్రం తెలిపారు. అలాగే తమ పనులు, వృత్తులు, ఉద్యోగాలు చేసుకునేవాళ్ళు, నటనమీద ఆసక్తి ఉంటె, స్థానికంగా జరిగే షూటింగ్స్ లో ఒకటి రెండు రోజులు తమకు వచ్చిన పాత్రల్లో నటించి యధావిధిగా తమ పనులు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. గౌతమ్, శివ, ఫణి, సాయి, సన్నీ, తదితరులు సమా వేశంలో పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాలకు విద్యార్థులకు అండగా ఫెస్పా సేవలు

**రాష్టంలో ఉండే విద్యార్థుల సమస్యలపై స్పందిస్తాం**
**ఫెస్పా ఆధ్వర్యంలో కోరిమిల్లి అంబేద్కర్ జన్మదిన వేడుకల్లో అన్నసమర్పణ**






**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:.** రాజానగరం నియోజకవర్గం స్థానిక కొండ గుంటూరు వృద్ధాశ్రమంలో కే.అంబేద్కర్ పుట్టినరోజు సేవలు సందర్భంగా ఫెస్పా ఆధ్వర్యంలో ఉచిత విద్యార్థి, విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం వృద్ధులకు, వికలాంగుల కు అన్న సమర్పణ చేశారు. అంబేద్కర్, కొమ్ముసత్తిబాబు మాట్లాడుతూ ఉచిత విద్య విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో మొదటి సారిగా మా అసోసియేషన్ సేవలలో భాగంగా వికలాంగులకు వృద్ధులకు 100 మందికి అన్నదాన సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పెస్పా ఏర్పడడానికి మూలకారకుడు అంబేద్కర్ పుట్టినరోజు సందర్భంగా దీనిని ప్రారంభించడం జరిగిందనీ. రాబోవు కాలంలో పెస్పా రాష్ట్రమంతా విస్తరించాలని, అనేకమంది బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో భాగంగా ప్రైవేట్ స్కూల్స్ లో ఉచిత సీట్లు ఫలాలను అందరూ అందు కోవాలనే ధ్యేయంతో పనిచేస్తున్నాం, రాష్ట్రంలో ఉండే విద్యార్థుల సమస్యలపై స్పందిస్తాం..విద్యా శాఖమంత్రి లోకేష్ పేదలపక్షాన నిలిచి మా సంఘం తరపున చేస్తున్న అర్జీలను స్వీకరించి దాని కనుగుణంగా ప్రతి విషయం లో సహకరిస్తారు అని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో సంఘ ప్రతినిధులు,తల్లితండ్రులు పాల్గొన్నారు.

## నరసన్నదేవస్థానం ఇన్చార్జిగా రాంజీ

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ నరసన్న కార్యాలయంలో మద్యం సీసాలు సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్న టువంటి పలుఅంశాలు భక్తుల నుండి వస్తున్న పలుఫిర్యాదులపై అన్నవరం ఈవో స్పందిస్త నరసన్న దేవస్థానానికి కొత్త ఇంచార్జ్ ను నియమించినట్లు అన్నవరం కార్యనిర్వహణ అధికారి వి సుబ్బరాజు ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం తాత్కాలికంగా కోరుకొండ నరసన్న ఆలయలో విధులు నిర్వహిస్తున్న ఆర్.రవికుమార్ ను ఆర్యపురంలో సత్యనారాయణస్వామి దేవస్థానానికి బదిలీ చేశారు. కోరుకొండ నరసన్న ఆలయంలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న పర్యవేక్షణఅధికారి వెంకటరమణకు స్థానచలనం చేసి, ఆ స్థానంలో సత్యశ్రీనివాస్ ని నియమించారు.
గతంలో కోరు కొండ దేవస్థానంపై అనుభవం ఉన్నటువంటి టి.ఎన్ రాంజీ ను కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసిం హస్వామి దేవస్థానం ఇన్చార్జిగా నియమిస్తు 23వ తేదీన ఆదేశములు జారి చేసినట్లు ఆయన ప్రకటన విడుదల చేశారు.
నరసన్న భక్తులు ఆలయంపై సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయాలకు స్వస్తి పలకాలని కోరారు.ఈ మార్పుపట్ల నరసన్న భక్తులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇనుగంటివారి పేటలో ఉచిత పశు వైద్య శిబిరం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో సీతానగరం మండలం ఇనగంటివారిపేట ఆర్.ఎస్.కె లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం నందు సర్పంచ్ సత్యం శ్రీరామమూర్తి,వైస్ ఎంపీపీ సత్యం మదన్ మోహన్, జనసేన టి.డి.పి నాయకులు పా ల్గొని రైతులకు ఉచిత మందులు, పశువులకు నట్టల నివారణ మందులు, పశు వ్యాధి చికిత్సలు, గర్భకోశ వ్యాధుల చికిత్సలు, జీవాలకు టీకాలు మొదలగు మందులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం నందు మండల పశువైద్యాధికారి డాక్టర్ ఫణీంద్ర, ఆదిలక్ష్మి (వి ఏ), ఎ.హెచ్.ఎ లు అశోక చక్రవర్తి, చిలకమ్మ, సౌశీల్య, వెంకటేష్, అల్లు సాయి, అంగర సాయి, గోపాలమిత్ర పనస రామన్న మొద`లగు సిబ్బంది, రైతులు పాల్గొనడం జరిగినది. సదరు శిబిరం ద్వారా సుమారు 64 పశువులకు, 200 చి కిత్సలు చేయగా 42 మంది రైతులు లబ్ధి పొందారు.

### ఎ ఐ ఎస్ సి ఆర్ పి ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా

## డాక్టర్ ఖండవల్లిలక్ష్మి నియామకం






- డాక్టర్ ఖండవల్లి లక్ష్మి మరిన్ని ఉన్నత పదవులు అధిరోదించాలి
- ఖండవల్లి లక్ష్మి కి అభినందన సభ
- ముఖ్యఅతిధిగా పాల్గొన్న రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి కి ఘన సన్మానం

**దివాన్ చెరువు, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రముఖ సంఘ సేవకురాలు, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఖండవల్లి లక్ష్మి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి పేర్కొన్నారు. ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల హక్కులు పరిరక్షణ సంఘం ( ఎ ఐ ఎస్ సి ఆర్ పి ఎస్ ) రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గా డాక్టర్ ఖండవల్లి లక్ష్మి నియమితులైన సందర్భంగా శుక్రవారం రాజమహేంద్రవరం రూరల్ దివాన్ చెరువు గ్రామంలో ఖండవల్లి లక్ష్మి కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఖండవల్లి లక్ష్మి ముందు ఉంటారని కొనియాడారు. ఖండవల్లి లక్ష్మి ఇప్పటికే తెలుగుదేశం పార్టీలో చురుగ్గా పాల్గొని పలు పదవులు అలంకరించారని, అలాగే హూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ లోను, ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల హక్కులు పరిరక్షణ సంఘం ( ఎ ఐ ఎస్ సి ఆర్ పి ఎస్) రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ఎన్నిక కావడం అభినందనీయమని అన్నారు. సంఘ సేవకురాలుగా సమాజానికి సేవలు అందించడంతోపాటు తెలుగు దేశం పార్టీలోనూ విస్తృతంగా తన సేవలు అందించాలని సూచించారు. ఇలాంటి పదవులు మరిన్ని అధిరోదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖండవల్లి లక్ష్మీ మాట్లాడుతూ తన తల్లి తెలుగుదేశం పార్టీలో చురుగ్గా పాల్గొని తదనంతరం తనకు పార్టీలు అవకాశం కల్పించారని తల్లి అడుగుజాడల్లో తాను పలువురికి సేవలు అందిస్తూ ముందుకు సాగుతు న్నానని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి కి ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో రాజానగరం తెలుగు దేశం పార్టీ నాయకులు గంగిశెట్టి చంటిబాబు, కొనతం నరసింహారావు,పుర్రె నాగబాబు, దాసరి శ్రీనివాస్,మల్లవరపు సత్యానంద్, బచ్చు శ్యామల ప్రసాద్, దేశాల శ్రీనివాస్,కుందుల రాయుడు,కొమ్ము సత్తిబాబు, నాగమణి,శ్యాంప్రసాద్, వరప్రసాద్, బొడ్డపాటి నాగేశ్వరరావు,ఈతకోటీ ఆనంద రావు, ములపర్తి శామ్యూల్, వెమగిరి సతీష్,రాచర్ల సతీష్,
తదితరులు పాల్గొన్నారు.

### బయట ప్రపంచం పట్ల బాలికలు

## అప్రమత్తంగా ఉండాలి: పావని

**- ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ సిడిపిఓ జే ఝాన్సీ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కోరుకొండ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మణి కుమార్, సత్యానంద్, ఐసిడిఎస్ సిబ్బంది జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించని సంయుక్తంగా పాఠశాల నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ బాలికల సమావేశంలో జిల్లా బాలికల సంరక్షణ కమిటీసభ్యులు పావని మాట్లాడుతూ బాలికల హక్కులు, బాలికలపై లైంగిక వేధింపుల వంటి సమస్యలు ఏర్పడినప్పుడు మహిళా హెల్ప్లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్లకు ఫోన్ చేసి రక్షణ పొందాలన్నారు. బాలికలకు విద్యా ప్రాధాన్యత, లింగ వివక్షత వంటి అంశాలపై అవగాహన కల్పించి, బాల్యవివాహాల వల్ల అనర్ధాలు, బాలికల అక్రమరవాణా, వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది మోహనలక్ష్మి, విద్య కమిటీ చైర్మన్ తెలగంశెట్టి శివరామకృష్ణ, మాత ప్రభు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### కైలాసభూమి, ఆలయంపై ఆరోపణలను

## రోటరీక్లబ్ జోక్యంతో సరిదిద్దాలి



**డాక్టర్ టి.కె విశ్వేశ్వరరెడ్డి**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. కొందరు కావాలని ఉద్దేశ్య పూర్వకంగా రాజమండ్రి ఉజ్జయని మహా కాళేశ్వర ఆలయం వ్యవహారాలను రాద్దంతం చేస్తున్నారని ఆసహనం వ్యక్తం చేశారు. సమాజంలో ఎన్నోరకాల దోపిడిలు జరుగుతున్నా పట్టించుకోని వారు ఆలయ వ్యవహారంలో జోక్యం ఏమటని అసంతృప్తి వ్యక్తం చేశారు. పిర్యాదులు వచ్చినపుడు ప్రభుత్వ ఉన్నత అధికారులకు విచారణ చేసే అధికారం ఉందని తప్పు పట్టలేమన్నారు. అయితే ఆలయంలో కానీ, కైలాస భూమిలో కానీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రోటరీ ప్రతినిధి పట్టపగలు వెంకట్రావుపై మీడియాలలో వస్తున్నవార్తా కథనాలు సమంజసం కాదని ఖండించారు. ఆలయ అంతర్గత వ్యవహారాల ను రోటరీ క్లబ్ నిర్వాహకులే సరిదిద్దాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇప్పటి వరకూ రాజమండ్రిలో ఉన్న రోటరీ క్లబ్ వారు ఎందుకు స్పందించలేదని టికె విశ్వేశ్వర రెడ్డి ప్రశ్నించారు. రోటరీ సంస్థలకు చెందిన ప్రముఖులు స్పందిం చాలని డిమాండ్ చేశారు. రాత్రి పగలు తేడా లేకుండా పట్టపగలు వెంకట్రావు ప్రతి రోజ వచ్చి కైలాస భూమిలో...మహాకాళేశ్వర ఆలయంలో అన్ని కార్యక్రమాలు స్వయంగా సమీక్షిస్తూ సేవలు అందిస్తున్నారని టి.కె విశ్వేశ్వరరెడ్డి ప్రసంసించారు. సమాజానికి మేలు చేసే వ్యక్తుల పై బురదజల్లడం మానుకోవాలని హితవు పలికారు. బ్లాక్ మెయిలింగ్ సరికాదని పేర్కొన్నారు.

### జీతెలుగులో ఎన్నాళ్లో వేచిన హృదయం

## సరికొత్త సీరియల్ ప్రారంభం

**- జనవరి 27 సోమవారం నుండి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు!**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జీతెలుగు ఛానల్ లో ఆరంభం నుంచి ఆసక్తికరమైన అంశాలతో, ఆకట్టుకునే కాన్సెప్ట్ తో ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలను అందిస్తూ తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచుతోంది. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్ లో ఆకట్టుకుంటోన్న జీతెలుగు మరో కొత్త సీరియల్తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం జనవరి 27న ప్రారంభం కానుంది. బాధ్యతలు, బంధాలే ప్రధానంగా సాగే అందమైన ప్రేమకథ ఎన్నాళ్లో వేచిన హృదయం సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు, మీ జీ తెలుగులో!ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ త్రిపుర (తన్వియ)అనే ఒక స్కూల్ టీచర్,వ్యాపారవేత్త అయిన బాలకృష్ణ(చందు గౌడ) మధ్య సాగే కథతో రూపొందుతోంది. కారు ప్రమాదంతో మానసిక వైకల్యానికి గురైన బాలకృష్ణ ఆరోగ్యం బాగుపడేందుకు అతణ్ని రామాపురం తీసుకొస్తారు. కుటుంబ బాధ్యతలతో సాగుతున్న త్రిపుర జీవితం బాలతో ఎలా ముడిపడుతుంది? బాల ఆరోగ్యం బాగుపడేందుకు త్రిపుర ఏం చేసింది? ఇద్దరి జీవితాల్లో వచ్చే సమస్యలేంటి? అనే విషయాలు తెలుసుకోవాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ని మిస్ కాకుండా చూసేయండి! ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథతో తెరకెక్కుతున్న ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు రెట్టింపు వినోదం అందించేందుకు సిద్ధమైంది. చందు గౌడ, తన్వియ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ముంతాజ్, లక్ష్మణ్, ఉమ, కౌశల్, ప్రసాద్, కరాటే కల్యాణి, విశ్వ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ మీరూ తప్పక చూడండి!

## వశిష్ట గోదావరి పెరుగులంక భూములు పేదలకు పంచాలి : సిపిఎం




**పెనుగొండ / ఆచంట, విశ్వం వాయిస్ న్యూస్:** : సిద్ధాంతం గోదావరి మధ్యలంక వెంబడి ఉన్న సుమారు 200 ఎకరాలు భూమిని పేదలకు పంచాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. గురువారం సిపిఎం పార్టీ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం గోదావరి పరివాహక ప్రాంతంలోని లంక భూములలో పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కే తా గోపాలన్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పెరుగు లంక భూములను పంచాలని సిపిఎం ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకున్న సందర్భం లేదని విమర్శించారు. సిద్ధాంతం గ్రామంలో వందలాది నిరుపేద కుటుంబాలు కాయ కష్టం తప్ప సెంటు సాగు భూమి లేని దుస్థితి ఉందన్నారు. ఇటీవల తూర్పుగోదావరి జిల్లా నుండి పల్లె పాలెం గ్రామానికి చెందిన కొందరు రైతులు సుమారు 50 ఎకరాలు లంక భూమి ఆక్రమించుకుని సాగు చేస్తున్నారు. ఇప్పటికే సుమారు 400 ఎకరాలు పట్టా సాగుదారులు ఉంటున్న భూముల వెంబడి ఉన్న 200 ఎకరాలను పేదలకు పంచడం ద్వారా వారికి పెద్ద ఎత్తున ఉపాధి కలిగి ఆర్థికంగా నిలబడతారన్నారు . తక్షణమే అధికారులు స్పం దించి వశిష్ట గోదావరి తీరానున్న పెరుగు లంక భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి షేక్ పాదుషా, మండల కమిటీ సభ్యులు కప్పల రత్నరాజు, ఆవుల శ్రీనివాసరావు, గుమ్మడి భాను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**

నిన్న జరిగిన పుట్టినరోజు వేడుకలలో భాగంగా ఈరోజు విద్యాశాఖ మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రాజవొమ్మంగి తెలుగుదేశం కార్యాలయంల లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు జనసేన వీర మహిళ సీతామహాలక్ష్మి ఘనంగా మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు సభ్యులు ఘనంగా జరుపుకున్నారు చెక్క లవ రాజు జట్టు మధు మరి చెట్ల శ్రీనివాస్ వెచ్చం లవరాజు పెద్దాడ నూకరాజు మరిషా గోపి కర్రి ముత్యాలరావు పెద్దిరెడ్డి సత్తిబాబు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచితంగా గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు




**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్** విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ రాజవొమ్మంగి మండలం ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామంలో శుక్రవారం విజయ వాహిని చారిబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ప్రాజెక్టులో భాగంగా ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. మహిళలకు గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు రుతుక్రమ సమస్యలపై 200 మందికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేశారు. స్త్రీల ఆరోగ్య సమస్యలు వాటి పరిష్కారంపై గైనకాలజిస్ట్ మాధురి సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యులు మనోజ్ కుమార్ భార్గవ్. అప్పలరాజు పాల్గొన్నారు.



## సీడు-ఫీడు ధ్వంసం చేస్తున్న
# పట్టించుకోని అధికార యంత్రాంగం



- 44 గ్రామాల మత్స్యకారులు గిరిజనులు పొట్ట కొడుతున్న బయట ప్రాంత వ్యక్తులు
- 44 గ్రామాల మత్స్యకారులు గిరిజనుల ఆవేదన
- అర్ధరాత్రి వలలు వేస్తూ వచ్చే టన్నుల కొద్ది చేపలను లారీల్లో తరలింపు
- తెల్లవారేసరికి గండి పోచమ్మ ఆలయం వద్దకు బోట్లపై తీసుకువచ్చి ట్రాక్టర్ పై పురుషోత్తపట్నం తరలించి చిన్న చేప ప్యాకింగ్ చేస్తున్నట్లు సమాచారం
- ఔషధ గుణాలు కలిగే లక్షలు విలువ చేసే ఇల్లంబరం చేప పిల్లలు కలకత్తా ఎక్సపోర్ట్
- ఆ వలలో వచ్చిన చీరమెను మరియు గుడ్డుని ధ్వంసం చేస్తున్న పట్టించుకోని పరిస్థితి
- ఇంత జరుగుతున్న కళ్ళకు గంతలు కట్టుకొని మాకేం తెలియదు అంటున్న అధికార యంత్రాంగం

**దేవీపట్నం, విశ్వం వాయిస్,**

దేవీపట్నం మండలం అల్లూరి సీతా రామ రాజు జిల్లా రంప చోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలంలో 44 గ్రామాల పరిధిలో పోలవరం ప్రాజెక్టు రీత్యా ప్రభుత్వం వారు నియమ నిబంధనలు విధించినప్పటికీ సీడు-ఫీడు ధ్వంసం చేస్తూ ధనార్జన కోసం అంతర్రాష్ట్ర వ్యాపారాలు కోట్లలో జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే 44 గ్రామాల్లోని మత్స్యకారులు మరియు గిరిజనులకు వేట నియమాలు కలిగి ఉంటారు. ఆయా ఏరియా గ్రామాల్లో జీవనోపాధికి వేట సాగించి వచ్చు ఆర్థిక ఆదాయంతో భార్యా పిల్లలతో జీవితాలు సాగిస్తున్నారు. కానీ ఈ గ్రామాల్లో మత్స్యకారుల గ్రామాలు పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపు కి గురి అవ్వడం వలన దేవీపట్నం మండలం దేవారం, శరభారం ఇందుకూరు, ఇందుకూరుపేట, పోతవరం గ్రామ పంచాయతీల పరిధిలో గల గ్రామాల్లో అద్దె ఇళ్లల్లో ఉంటూ తెల్లవారుజామున భార్య పిల్లలతో వెళ్లి సాంప్రదాయ వేట ఆడి వచ్చు ఆర్థిక ఆదాయంతో భార్యా పిల్లలతో జీవినం సాగిస్తారు. దేవీపట్నం పోలీస్ స్టేషన్ నుండి నేషనల్ పార్క్ పరిధిలో వున్నది. కానీ ఈ 44 గ్రామాల మత్స్యకారులు వేటాడి జీవించే గోదావరి పరివాహక ప్రాంతంలో మైదాన ప్రాంతాలైన కొవ్వూరు,రాజమహేంద్రవరం, ధవళేశ్వరం, కాకినాడ,యానాం నక్కపల్లి, నుంచి వచ్చిన వాడీలు మరియు జాతీయులు మత్స్య శాఖ వారి నియమ నిబంధనలకు వ్యతిరేకంగా చిన్న కన్నుల వలలతో (చీర మేను అలివి) వేటాడుతున్న పట్టించుకోని మత్స్యశాఖ. 44 గ్రామాల గిరిజన మత్స్యకారులపై దౌర్జన్యం చేసి ఈ వేట కొనసాగిస్తున్నారు. అయితే ఈ మైదాన ప్రాంతాల మత్స్యకారులు మరియు అంతర్రాష్ట్ర ముఠాలతో కొంతమంది స్థానికులు అండదండలతో ఈ వేటను కొనసాగిస్తూ గోదావరి పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటూ అర్ధరాత్రి సమయంలో (చీర మీను అలివి) వేసి టన్నుల కొద్ది చేపలను పట్టి గండి పోచమ్మ ఆలయం వద్దకు బోట్లపై తీసుకువచ్చి ట్రాక్టర్లపై పురుషోత్తపట్నం తరలించి చిన్న చేపను పేకింగ్ చేసి బయట ప్రాంతాలకు తరలిస్తున్నారు. అదేవిధంగా సీడు-ఫీడు గోదావరి గట్లపై పారవేస్తూ నదిలో మత్స్య సంపదను ధ్వంసం చేస్తున్నారు. ఇలా అయితే రాబోయే రోజుల్లో ఎటువంటి సీడు గాని ఫీడు గాని లేకుండా గోదావరి నది ద్వాంసం అవుతుందని వాదించినా పట్టించుకోని పరిస్థితి..

కోట్ల రూపాయల్లో ఈ వ్యాపారం జరుగుతుందనీ ఏదేమైనా మత్స్యశాఖ వారు విధించిన నియమ నిబంధనలకు వ్యతిరేకంగా చిన్న కన్నుల వలలను(చీర మెను అలివి వలలు) ఉపయోగించి మత్స్య సంపదను నాశనం చేస్తున్న వారిని రాష్ట్ర మత్స్యశాఖ నియమ నిబంధన ప్రకారం చర్యలు తీసుకుని పోలవరం నిర్వశిత 44 గ్రామాల మత్యకారులకు గోదావరి నది నందు చేపలు పట్టుకొనుటకు లైసెన్సు కలిగి వున్నారని కనుక వారికీ న్యాయం చేయాలనీ పలువురు మత్స్యకారులు గిరిజనులు కోరుతున్నారు..

## ఎంఎల్ఏ మిర్యాల శిరీష భాస్కర్ ఆధ్వర్యం లో
# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



- రెండు వేల మంది కి పైగా పార్టీ లో కి చేరికలు
- మహిళలకు చీరలు , వృద్ధుల కు దుప్పట్లు పంపిణీ
- మూడు వేల మంది కి పైగా విందు బోజనాలు ఏర్పాటు

**విశ్వం వాయిస్ న్యూస్ ( రంపచోడవరం ) :** రాష్ట్ర ఐటీ , విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను రంపచోడవరం ఎంఎల్ఏ మీర్యాల శిరీష్ భాస్కర్ లు రాష్ట్రం లో నే ఎన్నడూ కని విని ఎరగని రీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలకు చీరలు , వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాల్లో తూతూ మంత్రంగా నలుగురుకీ బట్టలు పంపిణి చేసి ఫోటోలకు ఫోజులు ఇస్తూ ఆర్భాటం చేసి వెళ్ళి పోతారు. కానీ రంపచోడవరం ఎంఎల్ఏ శిరీష భాస్కర్ దంపతులు మాత్రం నాలుగూ గంటలు కు పైగా చీరలు , దుప్పట్లు పంపిణీ చేస్తూనే ఉన్నారు. ఇంత భారీ ఎత్తున మహిళలకు చీరలు వృద్దులకు దుప్పట్లు పంపిణీ జరుగుతున్నా అక్కడికి వచ్చిన వాళ్ళల్లో ఎక్కడా కంగారు లేదు తోసుకోవటాలు అసలే లేవు ఎందుకంటే అక్కడ ఎంఎల్ఏ శిరీష భాస్కర్ దంపతులు అక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరు కి తమ స్వహస్తాలతో స్వయంగా నూతన వస్త్రాలు అందిస్తుండటం చేత కావొచ్చు. ఇక రాష్ట్రం లో , రంపచోడవరం నియోజక వర్గంలో తెలుగు దేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ను చూసి పార్టీలో కి చేరుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతూనే ఉంది. ఈ రోజు నారా లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా వైఎస్ఆర్సీపీ, ఇతర పార్టీ ల నుండి తెలుగు దేశం పార్టీలో కి వస్తున్న వారికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు ఎంఎల్ఏ శిరీష్ భాస్కర్ లు. ఈ సందర్భంగా రంపచోడవరం నియోజక వర్గ ప్రజలకు భారీ విందు బోజనాలు ఏర్పాటు చేశారు. ముందుగా ఉదయం పదకొండు గంటలకు తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లోకేష్ జన్మదిన వేడుకల లో భారీ కేకు ను కట్ చేసి కార్యకర్తలకు , నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ తాత, తండ్రి వలె లోకేష్ అన్న కూడా మంచి పరిపాలన అందించి ప్రజలలో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంటున్నారని ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు చేసుకోవాలని కోరారు. తనకు ఎంఎల్ఏ గా అవకాశం రావడానికి లోకేష్ అన్న కారణం అని ఆప్యాయంగా చెల్లెమ్మ అని పిలుస్తారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు మటం భాస్కర్, మాజీ ఎంఎల్ఏ చిన్నం బాబు రమేష్, గంగవరం, రంప చోడవరం , దేవిపట్నం, రాజవొమ్మంగి పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ నిరంజని దేవి, పార్టీ నాయకులు పెంట పాటి అనంత మోహన్, సలాది బాపి రాజు, సత్య తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ముంపు ప్రాంతలలో కచ్చులూరు
### కే గోందురు డి.పట్టాలు రైతులు ఆవేదన



**దేవీపట్నం, విశ్వం వాయిస్,** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం కచ్చులూరు గ్రామం కే. గోందురు గ్రామంలో డి. పట్టాల సమస్య రోజులు సాగుతున్నాయి తప్ప ముందుకు కదలడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు ఏదేమైనా ధవళేశ్వరం పోలవరం ప్రాజెక్టుకీ సంబంధించినటువంటి ఆఫీస్ కి వెళ్లి అడుగగా మీ జిల్లా కలెక్టర్ వద్దకు సమస్య తీసుకెళ్లమని చెప్పడం జరిగింది అక్కడనుండి పాడేరు జిల్లా కలెక్టర్ ఆఫీస్ కి వెళ్ళగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పందించి వీటిపై వెంటనే చర్యలు వేగవంతం చేయమని ఈ పట్టాలపై కొందరు దొంగ పట్టాలని చెప్పి మరికొందరు ఇక్కడ భూములు లేవని చెప్పి ఇవి దొంగ పట్టాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని వివరించడం జరిగింది రైతుల దగ్గర ఉన్న ఆధా రాలన్నీ చూ పించగా వీటిపై వెంటనే చర్యలు చేపట్టమని సంబం ధిత అధి కారులు చెప్పడం జరిగింది రైతుల పట్ల ఏ సమస్య ఉన్న చెప్పమని రైతుల్ని అడగడం జరిగింది ఈ విషయంపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ కి కచ్చులూరు కే గొందూరు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## రెండేళ్లు గడిచిన అందని హైవే నష్టపరిహారం ప్రజలు ఎదురుచూపు



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండల ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో జాతీయ రహదారిలో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజ్ అదేవిధంగా అప్రోచ్ రోడ్లు, అలాగే నష్టపరిహారం అందని దేవాలయంలో గృహాలను రాజవొమ్మంగి తాసిల్దార్ సత్యనారాయణ, రాజువొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు, జడ్డంగి ఎస్ఐ చినబాబు వీఆర్వో నానాజీ అలాగే వైయస్సార్సీపి మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ , జడ్పిటిసి జ్యోతి సర్పంచ్ మురళీకృష్ణ, ప్రతి సమస్య వద్దకు వెళ్లి పరిశీలించి సబ్ కలెక్టర్ తో రోడ్డు కాంట్రాక్టర్లతో మాట్లాడి పరిష్కరిస్తామని తాసిల్దారు సత్యనారాయణ చెప్పడం జరిగింది అలాగే భవనాలు కోల్పోయి రెండు సంవత్సరాలు కావస్తున్న దేవాలయాలు గృహాలు పరిహారం కోసం సబ్ కలెక్టర్ ఆఫీస్ నుండి వచ్చిన డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్ ఫిబ్రవరి నెలలో పరిహారం వచ్చేలా చేస్తామని చెప్పారు.

## అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్
# వీరభద్రం మృతి

**ప్రగాఢ సానుభూతి తెలిపిన తోటి సిబ్బంది సబ్ ఇన్స్పెక్టర్ చిన్నబాబు**



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**

రాజవొమ్మంగి మండల ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి మండలం జడ్డింగ్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఒబా వీరభద్రం శుక్రవారం మృతి చెందినట్లు జడ్డింగ్ సబ్ ఇన్స్పెక్టర్ చినబాబు మీడియా తెలిపారు. వీరభద్రం అనారోగ్యంతో బాధపడుతూ కాకినాడ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. వీరభద్రం స్వగ్రామం కరప మండలం వేలంగి కాగా ఆయన మృతి పై రాజవొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు జడ్జ్ ఎస్ఐ చినబాబు తోటి ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేశారు.

## శ్రీ విజయ దుర్గా మాత ఆలయం లో అమ్మవారి అభిషేకాలు ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు

### గురు భవాని శాఖ వెంకట్రావు

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:**

అల్లూరి సీతారామరాజు జిల్లా,కూనవరం మండలం లో,కూనవరం గ్రామంలో కొలువైయున్న శ్రీ విజయ దుర్గామాత ఆలయంలో శుక్రవారం దశమి సందర్భంగా తెల్లవారుజాము నుంచే అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగినాయి. ఆలయ నిర్వాహకులు గురు భవాని శాఖ వెంకట్రావు మాట్లాడుతూ, ఈరోజు ఎంతో పర్వదినము అని దశమి శుక్రవారం కలిసి వచ్చినందువల్ల అమ్మవారికి ఎంతో ఇష్టకరమైన రోజు అని, తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయని తెలిపారు. సాయంత్రం భజన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు, ఆలయ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.



# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతూరు నందు శుక్రవారం నాడు జాతీయ బాలికల దినోత్సవము చింతూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ చింతూరు నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలకు వ్యాసరచన పోటీ, డ్రాయింగ్ కంపిటేషన్స్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీయుత ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీ.అపూర్వ భరత్ విచ్చేసి బాలికలను ఉద్దేశించి ప్రసంగించారు. బాలికలు అందరు చక్కగా చదువుకుని అన్నీ రంగాల్లో రాణించాలని, అదే విధంగా విద్యార్థులు అందరు వారి య్నెక్క తల్లిదండ్రులను, ఉపాధ్యా యులను గౌరవించాలని, క్రమశిక్షణతో జీవించాలని,మార్చి లో జరిగే పదవ తరగతి పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని తెలియజేసి యున్నారు. వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన వారికీ బహు మతులు అందచేశారు. పాఠశాల గణిత,హిందీ, ఆంగ్ల ఉపాధ్యాయులతో పిల్లల యొక్క పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన బాలికలకు ఐటీడీఏ తరపున ప్రత్యేక బహుమతి అంది స్తానని ఈ కార్యక్రమంలో భాగంగా తెలియ జేసియున్నారు. అదేవిధంగా జిల్లా ఉపవైద్యాధికారి శ్రీ. పి.పుల్లయ్య మాట్లాడుతూ చదువుతో పాటు ఆరోగ్యం కూడా చాలా అవసరం అని, రక్తహీనత బారినపడకుండా పిల్లలే వారి తల్లిదండ్రులకు అవగాహన కలి గించేవిధ్ధంగా ఉండాలని చెప్పారు.మొదట 25 సంవత్సరాలు ఏ పిల్లలు అయితే కష్టపడతారు వారు లైఫ్ లో పైకి ఎదుగుతారు అని చెప్పియు న్నారు. ఒకరికి ఒకరు సపోర్టుగా అంటూ తోటి వారికి సహాయం చేసే విధంగా ఉండాలని పిల్లలకు సూచించారు. అత్యున్నత స్థానాల్లో ఉన్న మహిళలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని, చదువుతోనే సాధి కారత సాధించగలరని, సమాజంలో అసమానతలు తొలగాలి అంటే అందరూ బాలికలు ఉన్నత స్థానాల్లో ఉండే విధంగా కృషి చేయాలని చెప్పియున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చింతూరు మండల ఎస్సై రమేష్ బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో ఎవరు కూడా పర్సనల్ ఇన్ఫర్మేషన్, ఫోటోస్ షేర్ చెయ్యకూడదని, సమాజంలో బాలికలు మరియు మహిళలు పైన జరుగుతున్నటువంటి అన్యాయాలు పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని, వాటిని ఎదురించి పోరాడే విధంగా తయారువ్వాలని ఈ కార్యక్రమంలో భాగంగా తెలియజేసారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి మండల రెవెన్యూ అధికారి చిరంజీవి మాట్లాడుతూ బాలికలు ఎటువంటి ప్రలోభాలకు లోనవ్వకూడదని మంచి స్థాయిలో ఉండాలని చెప్పియున్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి విజయగౌరి మాట్లాడుతూ బాలికలందరు చదువు పైన శ్రద్ధ చూపించాలని, అత్యున్నత స్థానాల్లో ఉండే విధంగా తయారవ్వలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహా నిర్మూలన చట్టం 2006, న్యూట్రిషన్, పోస్కో చట్టం మొదలగు అంశాలపై బాలికలకు అవగాహన కల్పించియున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# విద్యకు ప్రాధాన్యత ఇస్తేనే మన దేశం సుస్థిరత అభివృద్ధి

- చదువు- ప్రగతికి మార్గదర్శి కావాలి
- జనవరి 24న అంతర్జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా
- డా.హిప్నో పద్మాకమలాకర్, సింగర్ శోభారాణి

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:**

చదువు ప్రగతికి మార్గదర్శి కావాలి కాని బలిపీఠం కాకుడదని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు.జనవరి 24న అంతర్జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ స్లం ఏరియాలో పిల్లలకు పోషకాహారం,నోట్ పుస్తకాలను క్లబ్ కోశాధికారి టి.ఆర్.శోభా రాణి, ప్రభావతి, జయశ్రీ, డా.హిప్నో పద్మా కమలాకర్ పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ అజ్ఞానాన్ని పారద్రోలి ప్రగతిశీల ఆలోచనలకు పునాది వేయాలన్నారు. కొత్త తరాలకు ఆధునిక నైపుణ్యాలను నేర్పించడం విద్య యొక్క అసలైన లక్ష్యమని చెప్పారు. విద్యావ్యవస్థలో మార్పు అవసరమన్నారు.మన విద్యావ్యవస్థలో మూస పాఠ్యాంశాలు విద్యార్థుల జీవితాలను అధోగతి పాలు చేస్తున్నాయన్నారు. విద్య మార్గద రకంగా ఉండాలన్నారు. పరీక్షల ఒత్తిడి, ర్యాంకుల రేసు, పెరుగుతున్న అంచనాలు విద్యార్థుల మానసిక స్థితిని దిగ జారుస్తు న్నాయని తెలిపారు. విద్య జీవితం పట్ల ఆశావహ దృక్పథాన్ని, తెలివితేటలను, దృఢచిత్తాన్నీ అభివృద్ధి చేసేలా వుండాలన్నారు.కానీ ప్రస్తుతం



మన విద్యావ్యవస్థలో పరిస్థితులు లక్ష్యాలకు విరుద్ధంగా వున్నాయి న్నారు. ఆచరణ సాధ్యం కాని బోధనా విధానాలు విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయని చెప్పారు.ఇటీవలి కాలంలో విద్యార్థులు ఒత్తిడితో తమ ప్రాణాలు తీసు కుంటున్నారని చెప్పారు. స్కూల్, కాలేజీ లలో సైకాలజిస్ట్ లను నియమించాలని సూచి ంచారు. క్లబ్ కోశాధికారి, సింగర్ టి.ఆర్. శోభారాణి మాట్లాడుతూ విద్య సమా జాన్ని మార్చగల శక్తివంతమైన ఆయు ధమన్నారు.

విద్యకు ప్రాధాన్యత ఇస్తేనే మన దేశం సుస్థిరత అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. మన పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడి పెట్టడం అనేది ప్రపంచానికి భరోసా ఇస్తుంది అని అన్నారు.

విద్యార్థుల ప్రతిభను వృద్ధి చేయడమే విద్యావ్యవస్థ అసలైన గమ్యం కావాలని చెప్పారు.

# చరిత్ర పుస్తకాలను సరిదిద్దాలన్న సూపర్‌స్టార్



జీవితకథల్లో నటించేప్పుడు, లేదా జీవితకథలపై శోధించేప్పుడు చరిత్రలోని చాలా నిజాలు నిగ్గుతేల్తాయి. చరిత్రను చదివి చదివి బాగా అవగాహన వచ్చాక, ఏ విభాగంలో చరిత్రను వక్రీకరించారో కూడా కొందరు నిపుణులుయ విశ్లేషిస్తుంటారు. చరిత్ర పాఠాలు చదవడమే కాదు, చారిత్రక కథల్లో, జీవిత కథల్లో నటించిన అనుభవం బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ కి ఉంది. అతడు తాజా ఇంటర్వ్యూలో చరిత్ర పాఠ్యాంశాలను మార్చాల్సిన అవసరం గురించి ఓ సూచన చేసారు. ఇది అందరినీ ఆలోచింపజేస్తోంది. మనం అక్బర్ లేదా ఔరంగజేబు గురించి చదువుతాము కానీ, మన దేశానికి చెందిన మనవాళ్లయిన సొంత హీరోల గురించి కాదు! అని అతడు విమర్శించాడు. చరిత్ర పుస్తకాలను సరిదిద్దాల్సిన అవసరం ఉందని కూడా అక్షయ్ కుమార్ అంటున్నారు. గత కొన్నేళ్లుగా అక్షయ్ పలు బయోపిక్‌లలో నటించాడు. 2018లో ప్యాడ్ మ్యాన్ చిత్రంలో లక్ష్మీ కాంత్ చౌహాన్ పాత్ర పోషించిన తర్వాత గోల్డ్ (2018), కేసరి (2019), సామ్రాట్ పృథ్వీరాజ్ (2022), మిషన్ రాణిగంజ్ (2023), సర్ఫిరా (2024) వంటి బయోపిక్‌లలో నటించాడు. ఇప్పుడు జనవరి 24న విడుదలైన స్కై ఫోర్స్ నిజ ఘటనల ఆధారంగా రూపొందింది. 1965లో జరిగిన ఇండో పాకిస్తాన్ వైమానిక యుద్ధంలో పాకిస్తాన్‌లోని సర్గోధ వైమానిక స్థావరంపై భారతదేశం జరిపిన ప్రతీకార దాడి కథను స్కై ఫోర్స్‌లో చూపిస్తున్నారు. ఈ చిత్రంలో అక్షయ్ వింగ్ కమాండర్ కె.ఓ. అజుహా (నిజ జీవిత హీరో ఓ.పి. తనేజా ప్రేరణతో) పాత్రలో, డెబ్యూ నటుడు వీర్ పహరియా టి. విజయ (అజ్జమడ బొప్పయ్య దేవయ్య ప్రేరణతో) పాత్రలో నటించారు. బయోపిక్ లు అన్నీ ప్రజలకు నచ్చవు. అక్షయ్ నటించిన బయోపిక్‌లలో కొన్ని వర్కవుటైనా కానీ మరికొన్ని భారీ పరాజయాలను చవిచూశాయి. జయాపజయాలతో సంబంధం లేకుండా అతడు అలాంటి పాత్రలు చేస్తూనే ఉన్నాడు. ఇప్పుడు తాను బయోపిక్ లనే చేయాలని ఎందుకు భావిస్తున్నాడో కూడా అక్షయ్ వెల్లడించారు. తాజా ఇంటర్వ్యూలో అక్షయ్ కుమార్ పాఠశాల పాఠ్య పుస్తకాలలో ఆదర్శంగా ఉండాల్సిన సినిమాల్లో తాను నటిస్తానని అన్నాడు. పుస్తకాలలో లేనివి మనకు తెలియనివి చాలా ఉన్నాయి. నేను ఉద్దేశపూర్వకంగా మన పాఠ్య పుస్తకాలలో కనిపించని పాత్రలను పోషిస్తున్నాను. మన చరిత్రకారులు బయటి ప్రపంచానికి తెలియని నిజమైన హీరోలు. ఎవరూ ఇలాంటి వాటి గురించి లోతుగా వెళ్లరు కాబట్టి ప్రజలకు ఏమీ తెలియదు. నేను ఈ రకమైన పాత్రల కోసం ఎంత దూరమైనా వెళతాను.. అని అక్షయ్ కుమార్ అన్నారు. మనం అక్బర్ లేదా ఔరంగజేబు గురించి చదువుతాం కానీ మన సొంత హీరోల గురించి చదవము. అలాంటి నిజ కథలను పాఠ్య పుస్తకాలలో ఉంచాలి. సైన్యంలోని వీరులకు సంబంధించిన చాలా కథలు ఉన్నాయి.

# రా ఫుటేజ్‌తోనే గురువుని థ్రిల్ చేసిన శిష్యుడు



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 16వ చిత్రం బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా చిత్రం ఉండబోతుందని ప్రచారంలో ఉంది. రామ్ చరణ్ పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే రెండు షెడ్యూళ్ల షూటింగ్ పూర్తయింది. తాజాగా ఈ రెండు షెడ్యూళ్ల రా ఫుటేజ్ ను బుచ్చిబాబు గురువు సుకుమార్ చూసి థ్రిల్ అయ్యారుట. రెండు షెడ్యూళ్లలో థ్రిల్లింగ్ అంశాలు ప్రేక్షకుల్ని ఎగ్జైట్ మెంట్ కు గురి చేసేలా ఉన్నాయని కితాబిచ్చారుట. బుచ్చిబాబు పనితనాన్ని ప్రశంసించారుట. రెండు షెడ్యూళ్లతోనే ఈ రేంజ్ లో మెప్పించాడంటే? బుచ్చిబాబు స్టోరీని ఎంత బలంగా రాసుకున్నాడో అర్థం పడుతుంది. ఈనెల 27 నుంచి మూడవ షెడ్యూల్ మొదలవుతుంది. ఈ షెడ్యూల్ హైదరాబాద్ లో నే ఉంటుందని తెలుస్తోంది. ఇప్పటికే సినిమాకి అవసరమైన సెట్స్ కొన్నింటిని రామోజీ ఫిలిం సిటీ సహా హైదరాబాద్ శివార్లలో నిర్మించారు. తదుపరి షెడ్యూల్ అక్కడే ప్రారంభిస్తారని తెలుస్తోంది. ఇందులో చరణ్ కి జోడీగా జాన్వీ కపూర్ నటిస్తోంది. రెండు షెడ్యూళ్ల షూటింగ్ లో చరణ్ తో పాటు జాన్వీ కూడా పాల్గొంది. మరి మూడవ షెడ్యూల్ లో జాన్వీ భాగమవుతుందా? లేదా? అన్నది చూడాలి. ఆర్సీ 16 సక్సెస్ చరణ్ కి అత్యంత కీలకం.

సినీ వాయిస్ CINEMA



# అందరినీ ఆకట్టుకునే కృతిసనన్

కృతిసనన్ తన అద్భుతమైన శైలికి పేరుగాంచింది. అందరినీ ఆకట్టుకునే దుస్తులు ధరించే విధానం ఆమె సొంతం. ఆమె తన సాధారణ ఎంపికలు కానటువంటి కొత్త శైలులను ప్రయత్నించినప్పటికీ, ఆమె ఇప్పటికీ ప్రత్యేకంగా నిలుస్తుంది. ఆమె ఫ్యాషన్ ఎంపికలు తరచుగా అభిమానులను ఆశ్చర్యపరుస్తాయి మరియు ప్రేరణ పొందుతాయి. నేనొక్కడినేలో తొలిసారిగా నటించింది. ఈ చిత్రం 2014లో విడుదలైంది. ఇది తెలుగు భాషలో యాక్షన్ థ్రిల్లర్. ఈ సినిమాలో ఆమె మహేష్‌బాబుకు జోడీగా నటిస్తోంది. ఈ చిత్రంలో, స్కిజోఫ్రెనియాతో పోరాడుతున్న ఒక రాక్ సంగీత విద్వాంసుడికి సమీర అనే స్నేహితురాలుగా కృతి నటించింది. ఈ కీలక పాత్రతో చిత్ర పరిశ్రమలో కృతి ప్రయాణం మొదలైంది. అప్పటి నుండి, ఆమె వివిధ చిత్రాలలో నటించింది. ఆమె ఫ్యాషన్ సెన్స్ కూడా అంతే గొప్పది. ఆమె సాధారణ దుస్తులు ధరించినా లేదా సొగసైన దుస్తులు ధరించినా, ఆమె ఎల్లప్పుడూ గొప్పగా కనిపించేలా చేస్తుంది.

ఒత్తిడిని అధిగమించేందుకు వ్యాయామంతో పాటుగా

# ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** నిత్యం పని ఒత్తిడిని అధిగమించేందుకు వ్యాయామంతో పాటు మంచి జీవనశైలి కొరకు ఆహారపు అలవాట్లలో కూడా మార్పులు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాతి రెవిన్యూ ఉద్యోగులకు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్ట రేట్ నందు రెవెన్యూ ఉద్యోగులతో ఆమె సమావేశం నిర్వ హించి విది నిర్వహణలో సమస్యలు,పని ఒత్తిడి ఆరోగ్య భద్రత జీవనశైలి అంశాలపై చర్చించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యో గులు విధులు బాధ్యత లు నిర్వహణతో పాటు గా ఆరోగ్య పరిరక్షణ ఆరోగ్య భద్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఇతర వర్గాల మారి మాదిరిగానే అనేక రకాల ఆరోగ్య సమస్య లను ఎదుర్కొంటారని వీటిలో మధుమేహం అధిక రక్తపోటు మానసిక ఆరోగ్య సమస్యలు ము ఖ్యమైనవన్నారు నేటి ఆధునిక యుగంలో జంక్ ఫుడ్ లు తినడం వల్ల ఆరోగ్య భద్రతకు ముప్పు వాటిల్లుతుందన్నారు. పని ఒత్తిడి కుటుంబ సమస్యలు ఆర్థిక సమస్యలు వంటి కారణాలవల్ల ఉద్యోగులు ఒత్తిడికి గురవుతార న్నారు. ఉద్యోగులు శారీరక మానసిక సామాజిక కుటుంబ సంక్షేమాన్ని పరిగణనలో తీసుకోవడం ద్వారా మరింత ఉత్సాహంగా విధులు నిర్వహించేం దుకు అవకాశాలు మెరుగవుతాయన్నారు ఉద్యోగులు ప్రజానీకానికి సేవలు చేయడంతో పాటుగా రాష్ట్ర అభివృద్ధి లో కీలకపాత్ర పోషిస్తార న్నారు సమయపాలన పాటిస్తూ విధి నిర్వహణ లో అంకిత బావ జవాబు దారితనం తో పనిచేస్తూ ఉన్నత స్థాయి అధికారుల మన్ననలను పొందా లని ఆమె స్పష్టం చేశారు. ఉద్యోగులకు మెరుగైన జీవన ప్రమాణాలు పాటిస్తూ పని ఒత్తిడిని తగ్గించుకుంటూ మెరుగైన జీవన శైలి అలవర్చుకో వాలన్నారు ఉద్యోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించ డానికి క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలు నిర్వ హించుకోవాలన్నారు. ఉద్యోగ ఒత్తిడిని తగ్గించ డానికి మానసిక ఆరోగ్యా న్ని మెరుగుపరచడానికి వ్యాయామం యోగాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం లో కలెక్టరేట్ పరిపాలనాధికారి కే.కాశీ విశ్వేశ్వరరావు కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, ఉప తాసిల్దారులు చినబాబు సిబ్బంది పాల్గొన్నారు.

# మండపేట మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ సాధారణ సమావేశం

**- టిడ్కో రుణాలు రద్దుకు కృషి - అన్నపూర్ణ ఆలయం నిర్మాణ ఇబ్బందులు తొలింగించాలి - సింగిల్ టెండర్ దాఖలు పై చర్చ...**
**- నియోజకవర్గం అభివృద్ధికి కృషి - ఎంపి నిధులతో ఎస్ సి ఏరియాలో రోడ్లు డ్రెయిన్లు నిర్మాణం**
**- మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే వేగుళ్ళ - గతంలో మంజూరైన పనులు వెంటనే పూర్తి చేయాలి - మున్సిపల్ బడ్జెట్ సమావేశంలోఎమ్మెల్సీ తోట - మండపేట బడ్జెట్ రూ 72 కోట్లు.. ప్రారంభ నిల్వ 3.84 కోట్లు - ఆదాయం 69.80 కోట్లు... వ్యయం 71.79 కోట్లు - రూ1.86 కోట్లు మిగులు బడ్జెట్ ఆమోదం**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆర్థిక ఇబ్బందులూ ఉన్న ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీ మేరకు టీడ్కో రుణాలు రద్దు కు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఎమ్మెల్యే వేగుళ్ల జో గేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి అధ్యక్షతన శుక్రవారం కౌన్సిల్ సాధారణ, బడ్జెట్ సమావేశాలు జరిగాయి. ఎమ్మెల్యే వేగుళ్ళ, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు టిడ్కో రుణాలు రద్దు చేస్తున్నారా అని ప్రశ్నించారు. దీనికి కమిషనర్ టీవీ రంగారావు సమాధానం ఇస్తూ బ్యాంక్ రుణాలు చెల్లించని వారికి ప్రభుత్వం వారి రుణాలు చెల్లించేలా ఉత్తర్వులు వచ్చాయని తెలిపారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకొని కమిషనర్ ఇచ్చిన సమాధానం తనకు అర్థం కాలేదన్నారు. తోట, చైర్ పర్సన్ లకు అర్థమైందా అంటూ ప్రశ్నించారు. ఇద్దరు మాట్లాడకపోవడం తో కమిషనర్ ను ఉద్దేశించి రెండు ముక్కల్లో సమాధానం ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. దీంతో ఆయన నీళ్ళు నిలిమిలారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కమిషనర్ మాటల గారడీ తో పెద్దలు ఎమ్మెల్సీ తోట ని కన్ఫ్యూజ్ చేశారని పేర్కొన్నారు. సమాధానం వివరణ లో లేదన్నారు. దీనిపై ఎమ్మెల్యే స్పష్టమైన హామీ ఇచ్చారు. రుణాలు రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఖజానా పరిస్థితి దృష్టి లో ఉంచుకొని నిర్ణయం ప్రకటిస్తారని చెప్పారు. గతంలో జగన్ రుణాలు రద్దు చేస్తామని చెప్పి అధికారం లో వచ్చిన తర్వాత రూ 500 ఇళ్ళ కే రద్దు చేసారని అనంతరం ఎన్నికల్లో ఆయన కు ఎటువంటి ఫలితం ఎదురైంది అందరికీ తెలిసిందే అన్నారు. అలాగే కూటమి హామీ నెరవేర్చకపోతే అలాంటి ఫలితాలు వుంటాయని తెలుసని పేర్కొన్నారు. పని చేసే ప్రభుత్వాలకు ప్రజలు మద్దతు ఇస్తారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ కి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. 400 మంది లక్ష రూపాయలు చెల్లించి న వారికి అపార్ట్మెంట్ లు స్వాధీనం చేయలేదన్నారు. వీరికి బ్యాంక్ రుణం ఇవ్వలేదని అంటున్నారన్నారు. దీనిపై తనవద్దకు ఓ లబ్ధిదారులు వచ్చి తను తొలుత లక్ష రూపాయలు చెల్లించన్నట్లు చెప్పారన్నారు. తమను బ్యాంక్ కు తీసుకొని వెళ్లారని రూ 3.,40 లక్షలు బ్యాంక్ రుణం



కోసం సంతకాలు పెట్టమని చెప్పారన్నారు. 2.70 రిలీజ్ చేశారనీ మిగిలిన రు 70 వేలు ఇవ్వలేదని చెప్పారన్నారు. కాగా రూ 2.70 లక్షలకు వడ్డీ చెల్లిస్తున్నమని తెలిపారని పేర్కొన్నారు. తనకు అపార్ట్మెంట్ స్వాధీనం చేయలేదని చెప్పారనీ పేర్కొన్నారు. దీన్ని ఎమ్మెల్యే కౌన్సిల్ లో ప్రస్తావించారు. ఇలా ఇంకా ఎంత మంది వున్నారని టిడ్కో అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. 136 మంది వున్నారని సమాధానం ఇచ్చారు. ఎందుకు ఇవ్వలేదని చైర్ పర్సన్ ఇవద్దన్నారా.. ఎమ్మెల్సీ ఐవద్దన్నారా, తను ఇవద్దన్నా అంటూ ప్రశ్నించారు. దీనిపై అధికారులు జవాబు ఇవ్వలేక పోయారు. తక్షణమే వారికి స్వాధీనం చేయడం లో కమిషనర్ కు అభ్యంతరం వుందా అంటూ ప్రశ్నించారు. దీనికి కమిషనర్ అభ్యంతరం లేదని చెప్పడం తో వెంటనే వారికి అపార్ట్మెంట్‌లు స్వాధీనం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

**అన్నపూర్ణ ఆలయం నిర్మాణ ఇబ్బందులు లేకుండా చర్యలు...**

మండపేట బూరుగుంట చేర్వు వద్ద గతంలో నిర్మించిన అన్నపూర్ణ ఆలయ ఇబ్బందులు లేకుండా కౌన్సిల్ తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. కౌన్సిలర్ కాసిన కాశీ విశ్వనాథం మాట్లాడుతూ తమ వార్డు లో నిర్మించిన ఆలయం కు సంబందించిన విన్నపాన్ని అందజేసామని దీన్ని కౌన్సిల్ కు తీసుకురాలేదని ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ టివి రంగారావు మాట్లాడుతూ దానిపై కోర్టు లో కేసు వుందని పేర్కొన్నారు. ఈ సమయం లో కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ మాట్లాడుతూ దీనిపై మున్సిపాల్టీ కేసు వేసిందని దాన్ని ఉపసంహరించే సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ దశలో ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ అక్కడి ప్రజలందరి కోరిక మేరకు తమ ప్రభుత్వం హయంలో ఆలయం నిర్మించారన్నారు. కొందరు దీనిపై పిటిషన్ వేశారని పేర్కొన్నారు. దీంతో మునిసిపాలిటీ కేసు నమోదు చేసిందన్నారు.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- కెరీర్ వాయిస్
- క్రీడా వాయిస్
- హెల్త్ వాయిస్
- కిడ్స్ వాయిస్
- కిసాన్ వాయిస్
- సక్సెస్ వాయిస్
- తీర్పు వాయిస్
- వనిత వాయిస్
- విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com